


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 26 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 310 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం



2లో..

# వచ్చేనెలలో మరో రెండు హామీలు అమలు చేస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**
అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పామని చెప్పామని, దానిలో భాగంగా ఇప్పటికే ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పెంపు హామీలను అమలు చేశామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఫిబ్రవరి నెలలో మరో రెండు హామీలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఎల్బీ స్టేడియంలో నేడు జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ లీడర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చి 50 రోజులు కూడా కాకముందే బీఆర్ఎస్ నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని సీరియస్ అయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీ ఖజనా ఇచ్చినా నెల మొదటి తారీఖకే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు.. అలాగే రైతు బంధును ఫిబ్రవరి నెలాఖరులోగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని స్పష్టం చేశారు..ఇక ప్రజలు పదేళ్లు అవకాశం ఇచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితబంధు, బీసీ బంధు సహా ఏ హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. తనకు ఈ పదవి, హోదా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చినవే అని అన్నారు. కార్యకర్తల కఠోర శ్రమ వల్లే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వాళ్లు పెట్టిన భిక్షతోనే

మిగతా 2లో..



# 'యువ' కలలు నెరవేరుస్తా

కుటుంబ పార్టీలను ఓడించండి.. బీజేపీ మేనిఫెస్టోకు సలహాలివ్వండి
నవ ఓటర్లకు 'మోదీ గ్యారెంటీ'
నమో యాప్ ద్వారా పంపండి
మంచి ఆలోచనలు పంపినవారిని స్వయంగా కలుస్తా: మోదీ



2లో

## ఓటర్లను బెదిరించవద్దు

ఓటు ప్రజల చేతుల్లో ఆయుధం
14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్
ఫిబ్రవరి 8 నాటికి ఓటర్ల తుది జాబితా
రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడి



2లో

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**
తమిళిసై సౌందరరాజన్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ను నియ మించారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కోదండరాం , మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ రాజ్ భవన్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.అనేక వర్గాలను, సంఘాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన కృషి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. అందులో భాగంగా కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా ఖరారు చేసింది.



## దావోస్‌లో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ నేతలు ఏం మాట్లాడినా గవర్నర్‌కు తప్పు కనిపించిందని.. కానీ, కాంగ్రెస్ విషయంలో ఆమె పూర్తి సానుకూలంగా ఉందని విమర్శలు చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి , కేటీఆర్ . రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇచ్చి ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కేలా చేశారని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో ఆయన నేడు మీడియాతో చిట్ చాట్ చేస్తూ, తాము అనుభవం ఉన్న వారిని సలహాదారులుగా

మిగతా 2లో..

## నేడు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



2లో

## మెగాస్టార్ చిరంజీవి.. వెంకయ్యలకు పద్మ విభూషణ్



**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన 132 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు ప్రకటించింది. ఐదుగురు ప్రముఖులకు పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ అవార్డులను ప్రకటించింది.తెలుగు నాట సినీ రంగంలో విశేష సేవలందించిన మెగా స్టార్ చిరంజీవి, తెలుగు-జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడులను పద్మ విభూషణ్ పురస్కారాలతో గౌరవించింది. వీరితోపాటు తమిళనాడుకు చెందిన ప్రముఖ సినీ నటి వైజయంతి మాల బాలి, బీహార్ రాష్ట్రం నుంచి బిందేశ్వర్ పాఠక్ (సాంఘిక సేవ), తమిళనాడుకు చెందిన పద్మ సుబ్రమణ్యంలకు పద్మ విభూషణ్ అవార్డులు ప్రకటించింది. వీరితోపాటు పద్మ భూషణ్ అవార్డులను 17 మందికి, 110 మందికి పద్మ శ్రీ అవార్డులు ప్రకటించింది. బిందేశ్వర్ పాఠక్‌ను మరణానంతరం పద్మ విభూషణ్, కేరళ మాజీ గవర్నర్ ఎం ఫాతిమా బీబీకి మరణానంతరం పద్మ భూషణ్ అవార్డు వరించింది.

## వైఎస్ కుటుంబం చీలడానికి జగనే కారణం

అందుకు నా తల్లే సాక్ష్యం : వైఎస్ షర్మిల



2లో

## నేడు మద్యం దుకాణాల బంద్




2లో..

## 10 వేల అడుగుల ఎత్తులో జైశ్రీరాం జెండాతో స్కైడైవింగ్

రామ జన్మభూమి అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా కుల, మత బేధాలు లేకుండా జైశ్రీరాం నామాన్ని జపిస్తున్నారు. రాముని దర్శనం కోసం భక్తులు వేలాదిగా అయోధ్యకు చేరుకుంటున్నారు.థాయ్ లాండ్ లో 10వేల అడుగుల ఎత్తులో జైశ్రీరాం జండా రెపరెప లాడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ వేడుకకు గుర్తుగా, నేవీ మాజీ అధికారి లెఫ్టినెంట్ సీడీఆర్ రాజ్‌కుమార్ థాయ్‌లాండ్‌లో 'జై శ్రీ రామ్' జెండాతో స్కైడైవింగ్ చేశారు. అందుకు సంబందించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి..



# 'యువ' కలలు నెరవేరుస్తా

న్యూఢిల్లీ/బులంద్‌షహర్, జనవరి 25: యువతపై తనకు అపార విశ్వాసం ఉందని.. ఎల్లప్పుడూ వారికే తా ను పెద్దపీట వేస్తానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వారి కలలు నెరవేర్చడమే తన సంకల్పమని.. ఇది 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలను ఓడించాలని వారికి పిలుపిచ్చారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ యువమోర్చా గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నవ యువ ఓటర్లనుద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 5వేల ప్రాంతాల నుంచి ప్రథమ ఓటర్లు ఆయన ప్రసంగాన్ని విన్నారు. ఇంత భారీ సంఖ్యలో యువ ఓటర్లతో సంభాషించే అవకాశంరావడం ప్రపంచంలో ఏ నాయకుడికైనా బహుశా ఇదే మొదటిసారని ప్రధాని వ్యాఖ్యానించారు. యువతకు అపార ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తున ఖర్చుచేస్తున్నామని.. 'స్టార్టప్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' వంటి పురోగామి పథకాలు, వివిధ రంగాల్లో సంస్కరణలు చేపట్టామన్నారు. తొలిసారి ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు బీజేపీ అభివృద్ధి ఎజెండాకు మద్దతిస్తున్నారని తెలిపారు. 'అవినీతికి, బంధుప్రీతి, కుటుంబవాదానికి యువత వ్యతిరేకం. కుటుంబ పార్టీలు ఇతర యువకుల పురోగతిని అంగీకరించవు. మీ ఓట్ల బలంతో ఈ పార్టీలను ఓడించాలి. భారీ మెజారిటీతో పటిష్ఠ సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి' అని పిలుపిచ్చారు.

ఏప్రిల్-మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ మేనిఫెస్టో రూపకల్పనకు సలహాలు పంపాలని యువతను కోరారు. 'నమో యాప్ ద్వారా సూచనలు పంపండి. సుసాధ్యమయ్యే మంచి ఆలోచనలు పంపిన వారిలో కొందరిని నేను స్వయంగా కలుస్తా' అని చెప్పారు. వచ్చే పాతికేళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచే బాధ్యత ఇప్పటి యువతరంపై ఉందని ప్రధాని చెప్పారు. కాగా లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందుకోసం ఓ వినూత్న గీతాన్ని ప్రధాని సమక్షంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గురువారం ఢిల్లీలో ఆవిష్కరించారు. 'స్వప్నాలు సాకారం కానప్పుడు.. అందరూ మోదీనే ఎన్నుకుంటారు (సప్నే నహీ హకీకత్ బన్తే హై.. తభీ తో సబ్ మోదీకో చున్‌తే హై)' అనే ఈపాట అందరినీ ఆకర్షిస్తోంది. కాగా తనకు ఎన్నికల శంఖం పూరించాల్సిన అవసరంలేదని, తన కోసం ప్రజలే శంఖారావం చేస్తారని ప్రధాని అన్నారు. గురువారం ఆయన ఉత్తరప్రదేశ్‌లో రూ.19,100కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బులంద్‌షహర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

జైపూర్‌లో మోదీ, మేక్రాన్ రోడ్‌షో

జైపూర్, జనవరి 25: ఢిల్లీలో శుక్రవారం జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ గురువారం సాయంత్రం జైపూర్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ఓపెన్ టాప్ వాహనంలో నిల్చుని కబుర్లు చెప్పుకుంటూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలను చూస్తూ చేతులు ఊపారు. హవా మహల్ ముందు ఇద్దరూ దిగారు. ఆ ప్రాంతంలో హస్తకళల దుకాణాన్ని సందర్శించారు. ముఖ్య అతిథి కోసం అయోధ్య రామమందిర ప్రతిమను ప్రధాని కొనుగోలు చేసి బహూకరించారు. అలాగే ఇద్దరూ కలిసి మసాలా చాయ్‌ని సేవించారు. ఆ తర్వాత మళ్లీ వాహనం ఎక్కి సంగనేరి గేట్ వరకు రోడ్‌షో నిర్వహించారు. తర్వాత డిన్నర్, ద్వైపాక్షిక చర్చల కోసం రామ్‌బాఘ్ ప్యాలెస్‌కు బయలుదేరారు

## దావోస్‌లో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

నియమించుకుంటే గగ్గోలు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పుడెలా రాజకీయ నాయకులను సలహాదారులుగా నియమించుకున్నారని ప్రశ్నించారు. వేం నరేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సలహాలు ఇస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు వుంటుందా? అనే అనుమానం ప్రజల్లో వుందని షాకింగ్ కామెంట్స్ చేశారు.. కొత్త ప్రభుత్వంపై కొద్ది రోజుల్లోనే అసాధారణంగా వ్యతిరేకత వచ్చిందని, హామీలు అడిగితే%%ా% మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజల మనసులు గాయ పడతాయన్నారు కేటీఆర్. రేవంత్ దావోస్ కు పోయి పచ్చి అబద్ధాలు చెప్పారని, రైతు బంధు ఉండగా%%ా% మొదలు పెట్టనీ రైతు భరోసా ఇస్తున్నామని రేవంత్ అంటున్నారన్నారు. దీనిపై రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..

తెలంగాణాలో కేసీఅర్ ను, బీఆర్ఎస్‌ను లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ లు కుమ్మక్కు అయ్యాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు లెక్క బెడితే 420 అని వచ్చిందని,%%ా%వాళ్ళను అవమానించే ఉద్దేశ్యం లేదని అన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు ను హై కోర్టు కు ఇవ్వడాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలి ? అని ఆయన ప్రశ్నించారు. దావోస్ కు రేవంత్ ఎందుకు వెళ్ళాడు అన్నట్టుగా భట్టి విక్రమార్క మాటల దాడి ఉందని, బహుళ జాతి సంస్థలపై భట్టి విక్రమార్క దుర్మార్గంగా మాట్లాడారన్నారు. ఏ విచారణ అయినా చేసుకోండి%%ా%తప్పు చేసిన వారిని దోషిగా నిలబెట్ట%శీ%డి%%ా%అభ్యంతరం లేదని, తేల్చి చెప్పారు%%ా% లోక్ సభ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొంటామన్నారు. పార్టీ నిర్మాణం పై ఇక ముందు దృష్టి పెడతామని చెప్పారు..

'రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ తెచ్చుకున్నారని కోమటిరెడ్డి అనలేదా? అంటూ కెసిఆర్ ప్రశ్నించారు.. కాంగ్రెస్ పార్టీకి ఒక సీఎంను ఐదు సంవత్సరాలు కొనసాగించే చరిత్ర లేదని అన్నారు. తమ పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 420 హామీలు అమలు చేస్తారా? లేదా? అనే అంశం మీద అని అన్నారు. . కాంగ్రెస్, బీజేపీ కోఆర్డినేషన్ పర్ఫెక్ట్‌గా నడుస్తోంది. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని అన్నారు. కానీ అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటుందని.. అందుకే రాష్ట్ర బాగు కోసం తాము స్పందిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త సచివాలయం కడితే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు కొత్త సీఎం క్యాంపు ఆఫీసు, కొత్త హైకోర్టు ఎట్లా కడుతున్నారని ప్రశ్నించారు. సీఎం మారినప్పుడల్లా కొత్త క్యాంపు ఆఫీసులు వస్తాయా? అని అడిగారు. తాము కట్టిన ప్రగతి భవన్‌ను ఇగోతో డిప్యూటీ సీఎం భట్టికి రేవంత్ రెడ్డి ఇచ్చారని సీరియస్ కామెంట్స్ చేశారు. కేబినెట్‌లో చర్చించకుండానే రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి సాధించింది ఏం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుండే జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వంద రోజుల్లో హామీలను అమలు చేయాలని అన్నారు.

ఇక అసెంబ్లీ నియోజకవర్గాలలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 10 లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తెలంగాణ బలగం అనే పేరుతో బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇకపై ఉంటుందన్నారు. జిల్లా కమిటీలు లేవని, వాటిని వేస్తామని తెలిపారు.. ఫిబ్రవరి రెండవ వారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు అని అంటున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 14 నియోజకవర్గాలు స్వల్ప తేడాతో ఓటమి చెందామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గాల లో పటిష్టంగా పని చేసి ఉంటే గెలిచే వాళ్ళమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల సత్తా ఏంటో ప్రజలు చూపిస్తారని, అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించి తప్పు చేశామని ఇప్పటికే ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. అంతేకాదు.. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజాప్రతినిధులకు అవమానం జరుగుతోందని అన్నారు. ఎన్నికలు నిర్వహించకపోతే సర్పంచుల పదవీ కాలం పొడిగించండని కోరారు.

## నేడు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**

ఈ నెల 26వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఈ భేటీ జరగనుంది. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరు కానున్నారు.

## వచ్చేనెలలో మరో రెండు హామీలు అమలు చేస్తాం

ఈ రోజు తాను ఈ స్థానంలో ఉన్నానని భావోద్వేగానికి లోనయ్యారు. కార్యకర్తలతో పాటు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణ, కర్నాటకలో అధికారంలోకి రావడం చాలా ప్లస్ అయిందని అన్నారు.

ఈ దేశంలో త్యాగం గురించి మాట్లాడే హక్కు ఒక్క నెహ్రూ కుటుంబానికే ఉందని చెప్పారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. సంక్షోభంలో ఉన్న దేశానికి సోనియా గాంధీ స్థిరత్వాన్ని తెచ్చిందని గుర్తుచేశారు. . 18 ఏళ్లకే ఓటు, యువతకు కంప్యూటర్లు పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అన్నారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడినప్పుడు ఈ బీజేపీ పార్టీ ఎక్కడ ఉందన్నారు. మీ నాయకులు ఎవరైనా దేశం కోసం ప్రాణాలు ఇచ్చారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ దేశం కోసం బీజేపీ చేసిన త్యాగాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రపతి, ప్రధాన మంత్రి పదవులు తన వరకూ వచ్చినా సోనియా, 2004 లో రాహుల్ గాంధీకి ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా తీసుకోలేదని అన్నారు. ఇప్పటివరకు గాంధీ కుటుంబానికి సొంత ఇళు కూడా లేదంటే వాళ్లు ఎలాంటి వారో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు. సొంత ఇళ్లు కూడా కట్టుకోలేని వారికి అవినీతి చేయాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. పదే పదే బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మేస్త్రీ కామెంట్స్‌పై రేవంత్ రెడ్డి స్పందిస్తూ, అవును నేను మేస్త్రీనే. తెలంగాణను పునర్:నిర్మించే మేస్త్రీని' అని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు

## ఓటర్లను బెదిరించవద్దు

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఆయుధంలాంటిదని, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఓటు వేయడాన్ని గర్వంగా భావించాలని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ఉద్బోధించారు. నగరంలోని జేఎన్‌టీయూలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎన్నికల్లో తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఓ అభ్యర్థి బెదిరించారని, ఎన్నికల కమిషన్ అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు మొదటిసారి హోం ఓటింగ్ నిర్వహించారని, ఈ ఎన్నికలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచాయని అన్నారు. నోటాకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ.. అబ్రహాంలింకన్ అన్న బుల్లెట్ కన్నా ఓటు బలమైనది అన్న మాటను గుర్తు చేశారు. ప్రస్తుతం ఓటు శాతం గ్రామీణ ప్రాంతాల్లో పెరగగా.. హైదరాబాద్ వంటి పట్టణాల్లో తగ్గిందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు మరింత కృషి చేస్తామని చెప్పారు.

లోకసభ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నాం: వికాస్‌రాజ్

తెలంగాణలో లోకసభ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 8న ఓటర్ల తుది జాబితాను ప్రకటించనున్నట్టు తెలిపారు. గత ఏడాది కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు 9,99,667 ఓటర్లు నమోదైనట్టు వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 7.50 లక్షల మంది ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. అర్హులైన వారంతా ఆన్‌లైన్‌లో, బీఎల్‌ఓల ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వికాస్‌రాజ్ కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఢిల్లీ నుంచి సందేశం ఇచ్చారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అయా జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఆయా పోటీల్లో విజేతలైన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను గవర్నర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , జోనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, అభిలాష అభినవ్, వెంకటేశ్ దొత్రే, రవి కిరణ్, పంకజ, తదితరులు పాల్గొన్నారు

## గోదావరి నదిలో రెండు మృతదేహాలు లభ్యం.

**గోదావరినదిపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఆత్మహత్యలు.**
**గోదావరినది బ్రిడ్జిపై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆందోళనలుచేసినపట్టించుకోనిపాలకవర్గం ప్రజాప్రతినిధులు.**




**గోదావరిఖనిప్రతినిధి/పెద్దపల్లి/జనవరి25/అక్షరం న్యూస్:**

గోదావరిఖని శివారు ప్రాంతమైన గోదావరినదిలో గురువారం ఉదయం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి.దీంతో జాలర్లు మృత దేహాల ను బయటకు తీశారు.వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన నజీముద్దీన్ గత రెండు రోజుల క్రితం గోదావరినదిలో దుకడం తో వెంటనే జాలర్లు గాలింపు చర్యలు చేపట్టిన దొరకకలేదు.2 రోజుల తర్వాత మృతదేహం నీటి లో తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసు లకు సమాచారం అందించారు.ఈ మృతదేహాన్ని బయటకు తీయడానికి నదిలో జాలర్లు వెళ్లిన సమయంలో మరో మృత దేహం నీటిలో తెలియాడుతూ కనిపించించింది.వెంటనే జాలర్లు రెండు మృత దేహాలను బయటకు తీయగా మరో మృతుడు శివాజీ నగర్ కు చెందిన కొయ్యడ రాకేష్ గా గుర్తించారు.అయితే మరీ కొన్ని రోజుల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో గోదావరి నదిలో మృతదేహాలు లభ్యం కావడంతో అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వెలువెత్తుతున్నాయి.గతంలోనే ఆత్మహత్యలను నివారించేందుకు గోదావరి నది బ్రిడ్జి పై పెన్షింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పిన అధికారుల రామగుండం కార్పొరేషన్ పాలకవర్గం ప్రజాప్రతినిధులు సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వారి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని పలువురు మండిపడుతున్నారు.గోదావరి నది బ్రిడ్జి పై పెన్షింగ్ ఏర్పాటు చేయాలని గతంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల వారు బ్రిడ్జిపై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్న కొంతవరకు ఏర్పాటు చేసి మధ్యలోనే వదిలేసిన అధికారులు ఆత్మహత్యలను నివారించేందుకు పూర్తిస్థాయిలో గోదావరి బ్రిడ్జి రెండు వైపులా పెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం.

**హనుమకొండ, పరకాల , జనవరి 25, అక్షరం న్యూస్.**

మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని "జాతీయ ఓటర్ల దినోత్సవం"గా జరుపుకోవాలని నిర్ణయించింది. దానిని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ యువతకు స్ఫూర్తి నింపేందుకు తన ప్రసంగాన్ని ఎల్ఇడి స్క్రీన్ పై విద్యార్థులకు చూపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 25 జనవరి 2011 నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల్లోకి యువత స్వచ్ఛందంగా రావాలని, వారు ఓటరు శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్క యువత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని దేశానికి ఉపయోగపడే నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ,పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల ఖాళీ ప్రసాద్ రావు ,రాష్ట్ర నాయకులు దేవు నూరి మేఘనాథ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతిలాల్ ,పగడాల రాజకుమార్ , అధ్యక్షులు మార్త బిక్షపతి , ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం నగెల్లి రంజిత్ ఇరుసడ్ల సదానందం ,కార్యదర్శులు గాజుల నిరంజన్ కుక్కల విజయ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి , మాజీ చైర్మెన్ మార్త రాజబద్రాయా , సీనియర్ నాయకులు దుబాస్ వెంకటస్వామి , పిట్ట వీరస్వామి ,దార్న నారాయణదాసు ,పిట్ట కిషోర్ మెంతుల సురేష్ ,సుమంత్ , చెరుపల్లి సునీల్ తడక విక్రమ్ గౌడ్ , గునిగంటి రఘుపతి గౌడ్ ,కృష్ణ బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసిలో ఫోటోగ్రాఫర్ ఆత్మహత్య



జ్యోతి నగర్ జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

. ఎన్టిపిసి కృష్ణానగర్ లో రమేష్ అనే అవుట్డోర్ ఫోటోగ్రాఫ ర్ తన నివాసంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్యపాల్పడ్డాడని ఎన్టిపిసి ఎస్ఐ జీవన్ తెలిపారు. 10 సంవత్సరాల క్రితం క్రితం పెళ్ళి, విడాకులు అయినప్పటి నుండి త్రాగుడుకు బానిసై బుధవారం రాత్రి సమయంలో కృష్ణనగర్ లోని తన నివాసంలో ఉరి వేసుకొని చనిపోయినాడని తల్లి ముత్యం సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షిని కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**ఖమ్మం/తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప్‌దాస్ మున్షిని రాష్ట్ర వ్యవసాయ శాఖ చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. గురువారం హైదరాబాదులో ఆమెను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. తెలంగాణ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లను గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ బలోపేతంపై ఇరువురు మధ్య చర్చలు కొనసాగాయి.

## వైరా రింగ్ రోడ్డులో ఏర్పడిన భారీ గుంతలు వెంటనే పూడ్చాలి..

## సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన...

ఖమ్మం/ వైరా జనవరి 25 (అక్షరంన్యూస్)

వైరా రింగ్ రోడ్డు లో ఏర్పడిన భారీ గుంతలు వెంటనే పూడ్చాలి అని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో భారీ గుంతలు ప్రక్కన పాడే ఉంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం -రాజమండ్రి, వైరా- మధిర రహదారి వైరా రింగ్ రోడ్డు లో భారీ గుంతలు ఏర్పడి రెండు నెలల అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు, భారీ వాహనాలు క్రింది నుంచి కంకర రాళ్ళ పైకి లెచి రోడ్డు మీద నడిచే ప్రయాణికులు, షాపు లో ఉన్న వారికి తగిలి ప్రమాదం గా మారింది అని అన్నారు, భారీ గుంతలు వల వాహనాలు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు వైరా రింగ్ రోడ్డు మర్మమతులు వెంటనే చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టుతాము అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు,కురుగుంట్ల శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, దొడ్డపనేని కృష్ణరజన్ రావు,ఎస్ కె పాషా, తోట కృష్ణవేణి, సుగుణ, రజినీ, అన్నవరపు వెంకటేశ్వరరావు , కోట ప్రేమ్,వడ్లమూడి మధు, నూకల వెంకటేశ్వరరావు గరిడేపల్లి సత్యం,కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ కుటుంబం చీలడానికి జగనే కారణం

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై సోదరి ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబాన్ని చీల్చి రాజకీయం చేస్తుందని జగన్ చేసిన ఆరోపణలను ఆమె ధీటుగా తిప్పికొట్టారు. గురువారం కాకినాడలో కాంగ్రెస్ పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో షర్మిల మాట్లాడారు. ' ఏపీని, నా కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ చీల్చిందని జగన్ అన్నారు. వైఎస్ కుటుంబం చీలిందంటే చేతులారా జగనన్న చేసుకున్నదే. జగన్ వల్లే అనేందుకు సాక్ష్యం దేవుడు. నా తల్లి విజయమ్మ' అని పేర్కొన్నారు.

అభివృద్ధి లేకుండా ఏపీ దయనీయ స్థితిలో ఉందంటే కారణం జగనేనని మండిపడ్డారు. జగన్ పార్టీ ఇబ్బందుల్లో ఉంటే 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వాళ్లను మంత్రులనుచేస్తానని చెప్పి మోసం చేశారని దుయ్యబట్టారు. జగన్ కోసం నెలల తరబడి 3,200 కి.మీ పాదయాత్ర చేశానని, సమైక్యాంధ్రకోసం కూడా పాదయాత్ర చేశానని గుర్తుచేశారు. ఎప్పుడు అవసరమొచ్చినా పార్టీకి అండగా నిలబడ్డ. జగనన్న గెలుపు కోసం స్వలాభం చూసుకోకుండా ప్రచారం చేశా' నని వెల్లడించారు.

రాజశేఖర్‌రెడ్డి పేరు, ఆశయాలు నిలబెడితే చాలు అనుకున్నా. వైఎస్ ఆశయాలు నిలబెడతారని జగన్‌ను ప్రజలు సీఎం చేశారని తెలిపారు. వైఎస్ వారసులమని చెప్పడం కాదు. పనితీరులో కనబడాలని సూచించారు. సీఎం అయిన రోజు నుంచి జగన్ మోహన్ రెడ్డి మారిపోయారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులను నెత్తినపెట్టుకుని పనులు చేశారని, నాడు వ్యవసాయం పండుగగా ఉంటే నేడు జగనన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండగగా మారిందని విమర్శించారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలిపారు. కొద్ది రోజుల క్రితం వరకు ఐఏఎస్ అధికారి జనార్ధన్ రెడ్డి టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా కొనసాగిన సంగతి తెలిసిందే. ఆయన హయాంలో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీక్ కావడంతో పలు పరీక్షలు వాయిదా పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. చైర్మన్‌తో పాటు సభ్యులందరూ రాజీనామా చేశారు. తాజాగా కొత్త చైర్మన్‌ను నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వం. సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అనిత రాజేంద్ర, పాల్వాయి రజనీ కుమారి, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, వై రాంమోహన్ రావు నియమితులయ్యారు.1962 డిసెంబర్ 3న జన్మించిన మహేందర్‌రెడ్డి 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. మహేందర్ రెడ్డి ఐపీఎస్‌గా 36 ఏండ్ల పాటు సుదీర్ఘ సేవలందించారు. పోలీసు శాఖలో సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు తెచ్చారు మహేందర్ రెడ్డి. 2022, డిసెంబర్ 31వ తేదీన మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేశారు.

## నేడు మద్యం దుకాణాల బంద్

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)**

: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ కానున్నాయి. మాంసం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. తిరిగి శనివారం ఇవన్నీ తెరుచుకోనున్నాయి.ఈ విషయం తెలుసుకొన్న మందుబాబులు గురువారం ఉదయం నుంచే క్యూలో నిలబడి మరీ మద్యాన్ని కొనుగోలు చేశారు.

# ఝాన్సీపై దాడి చేసిన కానిస్టేబుల్‌ను విధుల నుండి తొలగించాలి

## జీవో నెంబర్55 ను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి
## బండి రాజశేఖర్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్

**పెద్దపల్లి టౌన్ జనవరి 25 అక్షరం న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములు లను హైకోర్టుకు కేటాయించవద్దు జీవో నెంబర్ 55ను గవర్నమెంట్ వెంటనే వెనక్కి తీసుకోవాలి అని నిన్న యూనివర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పైన పోలీసులు క్రూరంగా జుట్టు పట్టుకోని బైక్ పైన లాగుతూ వెళ్లడం ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క దుర్మార్గ పాలనకు నిదర్శనం అని వెంటనే దీనికి కారణమైన కానిస్టేబుల్స్ పైన వెంటనే చర్యలు తీసుకొని విధులనుండి తొలగించాలని డిమాండ్ చేస్తు పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని గత నెల రోజులుగా యూనివర్సిటి వద్ద ఏబీవీపీ నిరసనలు ధర్నాలు చేయడం జరుగుతుందని అగ్రికల్చర్ వర్సిటీ అంటేనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చి దేశంలోనే అగ్రగావి రాష్ట్రంగా మార్చాలి అని రైతులకు నష్టాలు జరగకుండా రైతులు పండించే ప్రతి పంటకు లాభం వచ్చే విధంగా నూతన వంగడాలను విత్తనాలను పై పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన వర్సిటీ అలాంటి వర్సిటీలో 35 సంవత్సరాలుగా మెడిసిన్ ప్లాంట్స్ వెజిటేబుల్స్ సీడ్స్ ఆ గ్రూప్ లు ఫారెస్ట్రీ మొదలగు వాటిపై ఎన్నో రకాల పరిశోధనలు జరిగి తెలంగాణ రాష్ట్రంలో రైతులను మరియు రైతాంగాన్ని పటిష్టం చేయడానికి ఎనలేని కృషి చేయడం జరుగుతుంది కానీ నేడు అగ్రో బయోడైవర్సిటీ కొనసాగుతున్న పార్కులో రాష్ట్ర హైకోర్టుకు సంబంధించిన భవనాలను కట్టడానికి జీవో నెంబర్ 55ను తీసుకోవచ్చి యూనివర్సిటీలో దాదాపుగా 100 ఎకరాల భూమిని తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది కానీ హైకోర్టు బిల్డింగ్ ను ఈ ప్రాంగణంలో కట్టొద్దని



ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు అగ్రికల్చర్ వర్సిటీలో హైకోర్టు భవనాలను కట్టడం అంటే తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని తుంగలో తొక్కి వ్యవసాయ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమేనని అదేవిధంగా గ్రామీణ విద్యార్థులు విద్యను దూరం చేసి పరిశోధనలు జరగకుండా ప్రభుత్వం కుట్ర పొందుతుందని ఏబీవీపీ బండి రాజశేఖర్ అన్నారు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో ఏబీవీపీ తరపున రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొందించి యూనివర్సిటీలో గుంట భూమి కూడా వదలమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి అజయ్ జోనల్ ఇన్చార్జులు అరవింద్ రాకేష్ నాయకులు వంశీ సాయి తేజ శ్రీ దత్త ఆదిత్య విష్ణు గణేష్ శివ సూర్య మారుతి అభిషేక్ ప్రవీణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**-దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉంది**
**-యువత పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**-పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు**
**-సీనియర్ ఓటర్ల స్ఫూర్తి ఆదర్శప్రాయం**
**-జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి - 25 అక్షరం న్యూస్**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధం అని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారత ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసుకొని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. 2024వ సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ జరుగుతుందని, ఇందులో అర్హులైన ఓటర్లంతా పాల్గొని ఓటుహక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. లిభారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని



అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని, ఓటు హక్కు వినియోగించుకోవటంలో గర్వపడాలని , సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వేస్తూ మనకు ఆదర్శంగా ఉన్నారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.నేను ఖచ్చితంగా ఓటు వేస్తానులి అనే స్లోగన్ తో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈసందర్భంగా ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకత పట్ల వివరించి ఓటు వేయడం అనేది మన బాధ్యత అని తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో ఉన్న సినియర్ సిటిజన్ లకు సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అదనపు కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్, జిల్లా అధికారులు, ఎలక్షన్ డి.టి. ప్రవీణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆంగ్ల భాషపై విద్యార్థులు పట్టు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు**
**-ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులులి**
**-గణితం టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన డి.శృతికి ప్రత్యేక అభినందనలు**
**-అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీ షర్ట్ లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, రూరల్ జనవరి -25 అక్షరం న్యూస్**

విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, మన జీవన విధానంలో మార్పు సాధ్యమవుతుందని, సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి చేరుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో టీషర్ట్ లను విద్యార్థులకు కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రతి మనిషికి విద్య చాలా అవసరమని, మన జీవితాన్ని స్వతంత్రంగాఇతరులపై ఆధారపడకుండా జీవించాలంటే కూడా కనీస విద్య చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న గొప్ప వ్యక్తులంతా ఒకానొక సమయంలో పేదరికంలో ఉన్న వారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ప్రస్తుతం జీవితంలో గొప్ప స్థాయికి చేరుకున్నారని, వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. విద్య ద్వారా మాత్రమే మన జీవనవిధానం లో మార్పు సాధ్య మవుతుందని, విద్య ద్వారా నేటి బాలలే రేపటి సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపిఎస్, అధికారులు, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థానాలకు చేరుకుంటారని అన్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 బ్యాచ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జీవితంలో వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండటం చాలా ముఖ్యమని, వ్యాపారం చేయాలనే ఆలోచన ఉంటే స్వశక్తి సంఘాల ద్వారా అవసరమైన రుణం అందించేందుకు



సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్లంపై మంచి పట్టు ఉండే విధంగా పాఠశాలలో ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాషకు సంబంధించిన మెటీరియల్ టీవీ ద్వారా పిల్లలకు ప్రదర్శిస్తున్నామనీ అన్నారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా జిల్లా అధికారులచే ప్రతి బుధవారం పాఠశాలలను సందర్శించి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచే విధంగా కార్యాచరణ చేపట్టామని అన్నారు. పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థులు ప్రతి రోజూ కొంత సమయం క్రీడలలో పాల్గొనేలా పాఠశాలలకు అవసరమైన క్రీడా పరికరాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులచే ప్రతి రోజూ ఉదయం వేకప్ కాల్స్ ద్వారా పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ చంద్రమౌళి, మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల ఇంచార్జీ రామేశ్వర్, అప్పన్నపేట గ్రామ సర్పంచ్ స్వరూప, పూర్వ విద్యార్థులు, సఖి కేంద్రం సిబ్బంది, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిప్ప లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వనవాసి కి పరుపులు వితరణ

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 25**

చిప్ప లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు చిప్ప శ్రీనివాసరావు సత్యవతి దంపతులు జవ్వాది మురళీకృష్ణ (హెచ్ ఎం టీవీ సీనియర్ జర్నలిస్ట్) ఆధ్వర్యంలో వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయమునకు పది పరుపులను సేవా భారతి ప్రాంత సేవా ప్రముఖ్ వాసు సమక్షంలో వనవాసి కళ్యాణ పరిషత్ సహ ప్రాంత మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత కు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం నందు గిరిజన విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తున్నారని ఆయన అన్నారు. వనవాసి కళ్యాణ పరిషత్ కు జవ్వాది మురళీకృష్ణ చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక మైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.ఈ ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్ జి జిల్లా విభాగ కార్య వాహ రామచంద్ర రావు సభ్యులు రామాచారి సుమన్ కీర్తి సురేష్ గాదె శంకర్ చింతలపూడి రవి బత్తుల వెంకటేశ్వర్లు సాయి వనవాసి కళ్యాణ పరిషత్ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న జిల్లా సంఘటన ప్రముఖ్ గొంది శోభన్ బాబు సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ జవ్వాది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా నూతన ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సింగారం ధర్మేందర్

**కొడకండ్ల,జనవరి25(అక్షరం న్యూస్ ):**



జనగామ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా ఇట్టబోయిన కుమార్,గౌరవ అధ్యక్షుడిగా బైరు బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల మండల ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అధ్యక్షుడు సింగారం ధర్మేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ మాట్లాడుతూ ప్రతి మండలం నుండి ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ సోదరులు భవన నిర్మాణ కార్మిక కార్డు పొందవలెనని,అలాగే ప్రతి ఒక్కరు కార్డు రెన్యూవల్ చేసుకొని,ఐడి కార్డ్స్ పొందవలెనని,ప్రతి కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ అవకాశం కల్పించిన వివిధ మండలాల ఎలక్ట్రిషన్ సోదరులకు,ప్రతి కార్మికునికి కృతజ్ఞత తెలుపుతూ మన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లో ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎలక్ట్రీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లుపేటలో ఉచిత వాటర్ ట్యాంక్ ప్రారంభం

**- జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా ఆర్థిక సహకారం**
**-ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి**



**మెదక్ బ్యూరో /శివంపేట/ జనవరి 25( అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ప్రముఖ సంఘ సేవకుడు మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు డొనేట్ చేశారు. గురువారం వాటర్ ప్లాంట్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇరువురు వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లుపల్లి సర్పంచ్ శ్రీనివాస్ మెదక్ జిల్లా జడ్పి కోఆప్షన్ మన్సూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి గొర్రె వెంకట్ రెడ్డి శివంపేట సర్పంచ్ పాత్రల శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పిలుట్ల నరసింహారెడ్డి మండల మాజీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ శివంపేట మండల యూత్ విభాగ అధ్యక్షుడు పవన్ గుప్తా మద్దూమ్ పూర్ సర్పంచ్ సోము అశోక్ పెద్ద గొట్టిముక్ల నవీన్ వివిధ గ్రామాల్లో వచ్చిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు మల్లుపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 25 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, ఇతర సదుపాయాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అడిగి తెలుసుకున్నారు. మందులు, ఆహారం అందుబాటులోనే ఉన్నాయా..అని ఆరా తీశారు. దవాఖానాలో రోగులు, అటెండెంట్లకు అందిస్తున్న ఆహారంపై జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారు ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారు మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పడినందున ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకోవడానికి తాము సందర్శించినట్లు పుట్ట మధూకర్ గారు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాతా శిశు ఆసుపత్రులను గొప్పగా తీర్చిదిద్దామని, వాటి వలన పేద ప్రజలకు వైద్యం అంది ఎంతో లబ్ధి చేకూరిందని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు సరిపడే సంఖ్యలో ఉన్న సిబ్బంది కొరత ఉందని, కొంతమేర మందుల కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం దృష్టికి పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను తీసుకెళ్తామని వైద్యులతో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది తమ కుటుంబ సభ్యుల వలె చూస్తున్నారని అన్నీ సక్రమంగా అందుతున్నాయని రోగులు తమతోనే చెప్పినట్లు పుట్ట మధూకర్ అన్నారు. దేవుడు కంటే ముందుగా డాక్టర్ నే చూసే మన దేశంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా పేద ప్రజలకు వైద్యం అందాలని, ఇదేవిధంగా జిల్లా ఆసుపత్రి వైద్యులు పేద ప్రజలకు సేవలు అందించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వైద్యులను కోరారు.

## మద్యం సిండికేట్ పై చర్యలు తీసుకోండి

**-ఎస్పీ రోహిత్ రాజ్‌కు పిర్యాదు**
**-నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఎస్పీకి సన్మానం**
**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి25/అక్షరం న్యూస్ :**

నియోజకవర్గంలో నిబంధనలు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ కోరారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ గా భాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్ కు అభినందనలు తెలిపి,నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, రామవరం, సుజాత నగర్ ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారుల, రాజకీయ నాయకుల అండదండలతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి స్టాక్ పాయింట్లను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని, సదరు స్టాక్ పాయింట్ల నుండి బెల్ట్ షాప్ లకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు.నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిని గుర్తించి వారి లైసెన్స్ రద్దు చేసి, సదరు వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు నిరంజన్ కుమార్, సాయి పాల్గొన్నారు

## 2 ఎ గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమ్మిరెడ్డి కి పరామర్శ

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:**



ఆర్ జి 1 లోని 2 ఏ గనిలో మొదటి షిఫ్ట్ లో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలతో సింగరేణి ఏరియా హాస్పిటల్ నుంచి కామినేని హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న,సమిరెడ్డి కుటుంబ సభ్యులు కామినేని హాస్పిటల్ నుంచి యశోద హాస్పటల్ కు తీసుకెళ్లి ప్రత్యేక ట్రీట్మెంట్ చేపించిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోసు ప్రధాన కార్యదర్శి ప్రసాద్ టి ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు పరామర్శించారు.సమ్మి రెడ్డి కి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆపరేషన్ చేయించిన కుటుంబ సభ్యులు ఆ ఖర్చు అంతా సింగరేణి యాజమాన్యమే భరించాలని టి ఎన్ టి యు సి డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం రక్షణ చర్యలు ఒకటకపోవడం వల్ల గని ప్రమాదాలు జరుగుతున్నా యని ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణవిషయంలో యాజమాన్యం అధికారులు చూపించకపోవడం వల్ల గని కార్మికులు ప్రమాదాల్లో తీవ్ర గాయాలు అవుతున్నాయి.దీనిపై డిజిఎమ్ఎస్ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

# ఆధునిక పద్ధతులతో లాభదాయక సాగు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పంటల మార్పిడి విధానంపై విస్తృత అవగాహన కల్పించాలి**
**-ఎరువుల వినియోగం నియంత్రణపై సైతం రైతులలో చర్చ జరగాలి**
**-బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -25 అక్షరం న్యూస్**



రైతులు ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ లాభదాయక సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతువేదిక వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం, మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కృషి విజ్ఞాన కేంద్రం రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఆధునిక సాగు పద్ధతుల స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పంట మార్పిడి విధానం ప్రోత్సహిస్తూ రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయాలని, మార్కెట్ ఉన్న పంటలు, వాటి సాగు విధానాలపై రైతుకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి బ్రాహ్మణపల్లి గ్రామంలో కూరగాయల సాగు బాగా జరుగుతుందని, జిల్లాలోని రైతులకు ఇక్కడి రైతులు ఆదర్శవంతంగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులనువినియోగించడం వల్ల మన పెట్టుబడి తగ్గి అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని, నూతన సాగు విధానాలపై, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికలను వినియోగించు కుంటూ ఎప్పటికప్పుడు రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో ఉన్న 3 లక్షల ఎకరాల వ్యవసాయ భూములలో అధికంగా వరి పంట సాగు చేస్తున్నామని, ప్రస్తుతం ఇతర దేశాలు సైతం వరి పంట సాగు చేస్తున్నాయని, మార్కెట్లో వరి డిమాండ్ తగ్గుతుందని, దీని కారణంగా భవిష్యత్తులో వరి ధర లభించడం కష్టమవుతుందని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో విజయవంతంగా ఇతర పంటలు సాగు చేసి మంచి లాభాలు ఆర్జించిన రైతుల అనుభవాలు ఇతర రైతులకు తెలిసే విధంగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ మొదలగు వివిధ రకాల పంటల సాగు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు ముందస్తుగా తమ వద్ద ఉన్న భూ విస్తీర్ణంలో కొంత భాగం మేర ఇతర పంటలను సాగు చేయాలని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పరిశీలించిన తర్వాత మొత్తం విస్తరణలో ఇతర పంటలు సాగు చేయవచ్చని కలెక్టర్ అన్నారు.ప్రపంచంలోనే భారతదేశంలో మాత్రమే వ్యవసాయాన్ని లాభదాయకంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయంలో అధికంగా ఎరువుల వినియోగం వల్ల భూ సారం తగ్గుతుందని, సేంద్రియ ఎరువులను వినియోగించాలని, కెమికల్ ఎరువుల వినియోగం తగ్గించాలని, దీనిపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.అంతకుముందు లిజిల్లా కలెక్టర్ బ్రాహ్మణపల్లి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రధమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించారు.లి ఆధునిక సాగు పద్ధతులు వినియోగించడం వల్ల తక్కువ పెట్టుబడితో 20 శాతం అధికంగా పంట దిగుబడి వస్తుందని సంభందిత రైతు ఓదెల రాజు, వ్యవసాయ అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఏ.శ్రీనివాస్, మల్లారెడ్డి కాలేజ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ రాజారెడ్డి, ఏ.డి.ఏ శ్రీనాథ్, హెచ్.ఓ. జ్యోతి,సర్పంచ్ మల్లేశం, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఏవో ఐలవేణి, ఎఫ్.పి.ఓ. ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, మల్లారెడ్డి, కె.వి.కె. సైంటిస్టులు, వెంకన్న, భాస్కర్, కిరణ్, వినోద్, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు రంగచారీకి ఘనంగా నివాళులు అర్పించిన ముస్లిం మైనారిటీలు

**శ్రద్ధాంజలి ఘటించిన పుర:ప్రముఖులు**



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణపూర్,జనవరి25(అక్షరం న్యూస్):**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయ్యప్ప గురు స్వామికాబడిన కీర్తి శేషులు రంగాచారి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో ఆయన మరణించాడు.ఆ క్రమంలో చూస్తే..పట్టణంలోని అశోక్ నగర్ లో నివసిస్తున్నా ఆయన గృహానికి వెళ్లి అతని పార్థివ దేహానికి గురువారం పుష్పహారంతో ముస్లిం సోదరులు నివాళులు అర్పించారు.దాంతో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి-సంతాపం వ్యక్తం చేసారు.ఆ సందర్భంగా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..స్వర్గీయ రంగాచారితో ఉన్నటువంటి మంచి అనుబంధాన్ని గుర్తు చేసారు.ఆ తరుణంలో రామకృష్ణాపూర్ పట్టణంలో ఎంతోమంది అయ్యప్ప స్వాములను దేశంలో ఉన్నటువంటి వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడంతోపాటు కుల,మతాలకు అతీతంగా అందరికీ సహాయ సహకారాలు ఆయన అందించినట్లు తెలిపారు.అలాగే వృత్తి పట్ల నిబద్ధత కలిగి అందరితో కల్పుగోలుగా ఉండేవాడని ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ దావత్ ఏర్పాటు చేసేవాడని పేర్కొన్నారు.అలాంటి మంచి మనిషి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని ఆయనలేని లోటును పూడ్చలేనిదని ఎక్కడున్నా తన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసారు.ఆయన మృతితో పట్టణంలోని పుర:ప్రముఖులు ఆరోజు వాళ్ళ ఇంటికి చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు.ఆ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య,కో-ఆప్షన్ సభ్యులు యాకుబ్ అలీ,ఖాజాషరీఫ్,పాషా,తహర్,ఇస్మాయిల్,బిలాల్,మదీనా మస్జీద్ ఇమామ్ లు,అబ్దుల్ ఆజిజ్,అక్బార్ అలీ,పట్టణంలోని రాజకీయ నాయకులు,తోటి ఉద్యోగులు,పుర:ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# 108 మంది పుణ్య దంపతుల సామూహిక షష్టిపూర్తి మహోత్సవం...!

**శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయమందు అమ్మవారికి కుంభాబిషేకం.**
**శ్రీ శ్రీ శ్రీ శ్రీధర్ స్వామీజీ వార్ల ఆశీర్వచనంతో వారి స్వహస్తాలతో మన కర పత్రం బ్రోచర్ ఆవిష్కరణ.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 25 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ఆవరణలో షష్టిపూర్తి చేసుకోవాలి అని కోరిక ఉన్న దంపతులకు యిదే మా ఆహ్వానం జగద్గురువులు శృంగేరీ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి జీ మరియు శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామీజీ వార్ల ఆశీస్సులతో పాటు పెనుగొండ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించినఅనంతరం ముక్కామల క్షేత్రం వాసవీ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శ్రీధర్ స్వామీజీ వార్ల ఆశీర్వచనం లభించి వారి స్వహస్తాలతో మన కర పత్రం బ్రోచర్ ను ప్రారంభించు కొనుట మన అందరి అదృష్టంగా భావిస్తు మన శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం వేములవాడ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల మాఘమాసం లో తేది 24,25,26/2/2024 3రోజుల లో శని,ఆది,సోమవారం తేదీలలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ కుంభాబిషేకం అమ్మవారికి సువర్ణ రజిత ఆభరణాల సమర్పణ 108 మంది పుణ్య దంపతుల



సామూహిక షష్టిపూర్తి మహోత్సవం సత్ర అభివృద్ధి లో భాగంగా చేసిన నూతన నిర్మాణములు మరియు రినోవేశను పనులు ప్రారంభం కొరకు కాశీ లో నిర్మాణం చేయబోయే మన సత్ర నిర్మాణం ఎలాంటి విఘ్నాలు కలగకుండా శీఘ్ర నిర్మాణం జరుగుటకు ఈ 3 రోజుల కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ ముక్క మల క్షేత్ర వాసవీ పీఠం పీఠాధితులు శ్రీ శ్రీ శ్రీ శ్రీదర్ స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణ లో శ్రీ రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి హైద్రాబాద్. వైదిక నిర్వహణలో ఎంతోమంది మహాత్ములు, పండిత శ్రేష్ఠులు, ముఖ్య అతిథుల సమక్షంలో నిర్వహించు ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా%శీ% , మీరందరూ భాగస్వామ్యులు అయ్యి ఆ రాజ రాజేశ్వర స్వామి అనుగ్రహంతో పాటు, ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో100 సంవత్సరాల సంపూర్ణ జీవితం అష్ట ఐశ్వర్యములు కలిగి మీరు మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సమాజ శ్రేయోభిలాషి మీ బుస్స శ్రీనివాస్ అధ్యక్షులు మరియు సత్ర కమిటీ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం వేములవాడ వారి చరవాణి నెంబర్ 9849059490 కి వివరాలకు కరపత్రం బ్రోచ రు చూసి సామూహిక షష్టిపూర్తి మహోత్సవం చేసుకునే దంపతులు 36,000/- రూపాయలు చెల్లించి , మీ పేరు రిజర్వ్ చేసుకోగలరు

## మహిళ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలి

**కామ్రేడ్ గడ్డం జ్యోతి శ్రామిక మహిళ సమన్వయ జిల్లా కమిటీ కన్వీనర్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిడికే1, 3 ఇంక్లైన్ కమిటీ,ఆధ్వర్యంలో గురువారం మహిళా ఉద్యోగస్తుల సమస్యలపై కామ్రేడ్ గడ్డం జ్యోతి శ్రామిక మహిళా సమన్వయ జిల్లా కమిటీ కన్వీనర్ వినతిపత్రం అందించారు.జిడికె 1,3 ఇంక్లయిన్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఈ క్రింది సమస్యలను దృష్టికి తీసుకువస్తున్నాము.వాటిని పరిశీలించి,పరిష్కరించాల్సిందిగా కోరారు.సర్ఫేస్లో పనిచేస్తున్న ప్రాంతాలలో (ఇసుక బంకర్స్ 1,2) దగ్గర వాష్రూమ్స్ ఏర్పాటు చేయాలి.ఇసుక బంకర్ 1,2 వద్దకు పని కేటాయించినపుడు వారికి అక్కడికి తీసుకెళ్ళడం,తిరిగి తీసుకురావడానికి కంపెనీ వెహికిల్ ఏర్పాటు చేయాలి.మైన్స్ పై వాష్ రూమ్ తో కూడిన ప్రత్యేక రెస్ట్ రూం ఏర్పాటు చేయాలి.మహిళా కార్మికులకు ఓసిలలో ఇస్తున్న బూట్లను ఇవ్వాలి. సర్ఫేస్ లో పనిచేస్తున్న ఎలక్ట్రిషియన్స్, పిట్టర్స్ హెల్పర్స్ గా పనిచేయుటకు ఉత్సాహం ఉన్న వారికి చేంజ్ ఆఫ్ జాబ్ అవకాశం కల్పించాలి.క్యాంటీన్లు, ఆఫీస్లలో, స్టోర్ అవసరం మేరకు మహిళల ఉద్యోగులను భర్తీ చేయాలి, డిమాండ్ చేస్తూ సంబంధిత అధికారికి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం1, ఏరియా బ్రాంచి అధ్యక్షులు మేదరి సారయ్య,ఉపాధ్యక్షులు రాజమొగిలి, జీడీకే 1,3 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ దాసరి సురేష్,అసిస్టెంట్ సెక్రటరీ జి.సాయికృష్ణ,ఈ.సాగర్, నీలి రాజయ్య,ఐ.రమేష్,సమత,కళావతి,సంగీత, కరుణ,సుమలత,శివకుమారి,దివ్య,గీతాంజలి, సంధ్యారాణి, స్వప్న,వినోద.తదితరులు పాల్గొన్నారు,

# సిఎం అధ్వర్యంలో. వేములవాడ ఆలయ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహిస్తాం...!

**రాజన్న ఆలయ అభివృద్ధి లో మేమంతా భాగస్వామ్యం అవుతాం.**
**పెద్ద ఎత్తున భక్తులు వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తాం.**
**ప్రతి పైసా ప్రజా సంక్షేమ కోసమే వెచ్చిస్తున్నాం.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క).**
**ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 25 (అక్షరం న్యూస్):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఎంతైతే అభివృద్ధి చెందాలో ఆ విధంగా జరగలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వెంటనే దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) , తమ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహంకు చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పి అఖిల్ మహాజన్ లు పూల మొక్కలు బహూకరించి సాదర స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అద్దాల మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ...మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన తెలంగాణలోని రాజన్న ఆలయం, సమ్మక్క - సారక్క జాతర, ఇతర ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు.వీటి ప్రాశస్త్యం దేశం మొత్తం తెలిసేలా విస్తృత ప్రచారం చేయడమే కాకుండా , ఇక్కడకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.రాజన్న ఆలయం అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుతామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదని ఆమె తెలిపారు. దానికి సంబంధించి ఎట్లా చేయాలో అనేది ఇవాళ ,రేపు నిర్ణయిస్తామన్నారు.

స్టేట్ ఫైనాన్స్ నిధులు ఇతర పనులకు వెచ్చించడం వల్లే సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు పెద్ద మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని మంత్రి తెలిపారు. నిధుల లభ్యత బట్టి సర్పంచుల పెండింగ్ బకాయిలను దశలవారీగా చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి నెల 5 వ తేదీలోగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ ల వేతనాలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు.తమ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసమే వెచ్చిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లను 100 రోజుల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

**తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్న : మంత్రి**

తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అప్రతిహాసంగా కొనసాగించేందుకు , ఆశీస్సులు అందించాలని , ప్రజలు సంతోషంగా ఉండాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.సమ్మక్క- సారక్క జాతరకు ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం, పూజించడం మా అమ్మ, నాన్న , కుటుంబ సభ్యులకు ఆనవాయితీగా వస్తుందన్నారు.మొదట ఇక్కడ మొక్కులు చెల్లించుకున్న తర్వాత ఫిబ్రవరి లో జరగనున్న సమ్మక్క సారక్క జాతరకు ఇక్కడి నుండి తీసుకెళ్లిన అక్షింతలు ,నైవేద్యాలను అక్కడ సమర్పిస్తామన్నారు. ఆది సీనన్న , మాది అన్న చెల్లెల్ల అనుబంధం అని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆశీస్సులతో తను విప్, ఎమ్మెల్యే గా, నేను మంత్రిగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

## గోదావరి బ్రిడ్జి పై ఇంకెంత మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఫెన్సింగ్ వేస్తారు?

**నగరపాలక సంస్థ ను ప్రశ్నించిన దినేష్.**
**తక్షణమే సంబంధిత పరిశ్రమల అధికారులతో**
**ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసి ఫెన్సింగ్ ఏర్పాటుకు చొరవ చూపాలి.**
**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**








**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:**
గోదావరి బ్రిడ్జి పై ఇంకెంత మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ నగర పాలక వర్గాన్ని ప్రశ్నించారు.గురువారం గోదావరి బ్రిడ్జిని సందర్శించి అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా తో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుందిల్ల బ్యారేజ్ నుండి ఎల్లంపల్లి ప్రాజెక్టు దాకా గోదావరి నది లో నీళ్ళు నిలపడం తో నిండుగా ఉండి 2017 నుండి ఈ ప్రాంత ప్రజలు బ్రిడ్జి పై ఫెన్సింగ్ లేకపోవడం మూలంగా ఇతరత్రా కారణాల వల్ల ఆత్మ హత్యలకు పాల్పడుతూ దాదాపు 250నుండి 300 మంది వరకు ఆత్మహత్యలు చేసుకుంటే 25 నుండి మంది దాకా ప్రాణాలు కోల్పోయారని ఆయనఅన్నారు ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ ఎన్నో సార్లు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ పార్టీలు,స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు చేసినప్పటికీని గత ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు,నగర పాలకవర్గం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటికీ ఇంకా ఆత్మహత్యలు ఆగడం లేదని ఆయన అన్నారు.అదేవిధంగా ఈ విషయం లో స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకుని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న స్థానిక పరిశ్రమల అధికారులతో నగర పాలకవర్గం,పోలీసు అధికారులతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి గోదావరి బ్రిడ్జి పై ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.సింగరేణి,ఎన్టీపీసీ,అర్ ఎఫ్ సి ఎల్,రామగుండం నగర పాలక సంస్థ లు ఉన్నప్పటికీ ఏ మాత్రం ప్రజల భద్రత పై చిత్తశుద్ధి లేక పోవడం బాధాకరం అన్ని పేర్కొన్నారు.ఇక ఈ ప్రభుత్వాల పాలకుల పై నమ్మకం లేదని సింగరేణి యాజమాన్యం తలుచుకుంటే త్వరితగతిన పనులు చేయవచ్చు అని ఇట్టి విషయం పై త్వరలో సింగరేణి సి అండ్ ఎండీ ని కలుస్తామని మద్దెల దినేష్ పేర్కొన్నారు.

## మాత శిశు ఆరోగ్య కేంద్రంలో తల్లి, బిడ్డ మృతి

### వైద్యుల నిర్లక్ష్యంతోనే తల్లి, బిడ్డ మృతి అంటూ ఆరోపించిన కుటుంబసభ్యులు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.25/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం పట్టణ రామవరం లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సుజాతనగర్ మండలం నాయకులగూడేం గ్రామానికి చెందిన చింతాల సింధు అనే బాలింత ప్రసవ అనంతరం బిడ్డ, తల్లి ఇద్దరు మరణించారు. కుటుంభ సభ్యుల కథనం ప్రకారం చింతాల నింధు 23 సంవత్సరాల గర్భి ణీ స్త్రీ కి పురిటినొప్పులు రాగ కుటుంభ సభ్యులు హుటాహుటిన ఉదయం 10:30 గం రామవరం లోని మాత, శిశు ఆసుపత్రికి తీసుకురాగా సాయంత్రం 6 గంటల కూడా అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తల్లి ,బిడ్డ మృతి చెందారని ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందంటూ బంధువులు మాతా శిశు కేంద్రం వైద్యుల సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాసిల్దార్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 25(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని టీవీఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా వృద్ధ ఓటర్లను తహసిల్దార్ బి యాకన్న శాలువాలతో ఘనంగా సన్మానించినారు అనంతరం తహసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అందరితోటి ప్రతిజ్ఞ చేయించినారు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఎస్ఎంఎస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు బి ఎల్ వోలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్స్ దిశా నిర్దేశ కార్యక్రమానికి హాజరైన పొంగులేటి సోదరులు



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి25/ అక్షరం న్యూస్ :/ బూతులు ఏజెంట్స్ దిశా నిర్దేశ కార్యక్రమంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి.

## హైదరాబాద్ తరలి వెళ్లిన బూత్ లెవెల్ ఏజెంట్స్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 25 అక్షరం న్యూస్ :/

బూత్ లెవెల్ ఏజెంట్స్ దిశా నిర్దేశ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఆధ్వర్యలో ఖమ్మం నియోజకవర్గం నుండి తరలి వెళ్తున్న కార్యకర్తలకు సభ పాస్ లు అందజేయడం జరిగింది. అనంతరం తరలి వెళ్తున్న బస్సు లను జెండా ఊపి ప్రారంభించిన ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 25 /అక్షరం న్యూస్:/ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ వారి నివాసంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర రాజకీయలపై సుదీర్ఘంగా చర్చించారు. .ఈ కార్యక్రమంలో తుమ్మల తనయుడు యుగేందర్ పాల్గొన్నారు.

# జిహాద్ అంటూ రెచ్చగొట్టే ఉత్తరాలు రాసే వ్యక్తి అరెస్టు

- **సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కఠిన చర్యలు....**
- **ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుంది జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.25/ అక్షరం క్రైమ్ న్యూస్‌బీ ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు . మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి ని ఎట్టకేలకు అరెస్టుచేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు .చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబు క్యాంప్ ఏరియాలోని హిందూ దేవాలయాలకు, మసీదులకు మరియు అక్కడ నివసించే సామాన్య ప్రజల చిరునామాలకు మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉత్తరాలు రాస్తున్న వ్యక్తిని చుంచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం గైక్వాడ్ కైలాష్ కుమార్ తండ్రి లక్ష్మణ్, వయసు 53 సం. వృత్తి సీనియర్ క్లర్క్, హెవీ వాటర్ ప్లాంట్, అశ్వాపురం, నివాసం బాబుక్యాంప్, చుంచుపల్లి అను వ్యక్తి గత మూడు నెలలుగా మాస్క్ కట్టుకొని కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లోని వివిధ ఏరియాల లోని పోస్ట్ బాక్స్ లలో అసభ్యకరమైన పదజాలంతో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మరియు బాబు క్యాంప్ ఏరియాలోని కొంతమంది మహిళలపై కూడా వారి శరీర భాగాలను అసభ్యంగా వర్ణిస్తూ లెటర్స్ వేసినట్లుగా అంగీకరించడం జరిగిందని. గత సంవత్సరం నవంబర్ నెలలో జిహాద్ పేరుతో బాబు క్యాంపు లోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బెదిరింపు లెటర్స్ పంపించిన విషయంలో ఇతనిపై మొదటి కేసు నమోదు చేయడం జరిగిందని, హిందూ దేవాలయాలకు ముస్లింల పేరుతో, మసీదులకు హిందూ దేవాలయాల పేరుతో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా లెటర్స్ పంపుతున్న ఇతనిపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో 06 కేసులను నమోదు చేయడం జరిగిందని . చుంచుపల్లి పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా అరెస్టు చేయడం జరిగిందని, ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని, ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైన సహించేది లేదని, నిందితులని పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన కొత్తగూడెం డిఎస్పీ రహమాన్, చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, ఎస్సై ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 25/ అక్షరం న్యూస్:/

నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు అని. అదేవిధంగా ఉదయం 10 గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు అని. కావున ఖమ్మం పాలేరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయగలరని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి తెలిపారు.

## మద్యం సిండికేట్ పై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి పిర్యాదు

- **నూతనంగా భాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను సన్మానించిన బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.25/ అక్షరం క్రైమ్ న్యూస్ బీ కొత్తగూడెం నియోజకవర్గంలో నిబంధనలు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ కోరారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ గా భాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్ కు అభినందనలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖతపూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, రామవరం, సుజాత నగర్ ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారుల,రాజకీయ నాయకుల అండదండలతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి స్టాక్ పాయింట్లను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని, సదరు స్టాక్ పాయింట్ల నుండి బెల్ట్ షాప్ లకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధం గా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిని గుర్తించి వారి లైసెన్స్ రద్దు చేసి, సదరు వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని కోరారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగుల రవికు మార్,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి తిరుమల లడ్డూను అందించిన రాజన్నల తిరుపతి

- **ఎమ్మెల్యే కి అభిమానంతో తిరుమల శ్రీవారి లడ్డు అందచేత**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 25 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాకుకుడు రాజన్నల తిరుపతి తిరుమల తిరుపతి స్వామి దర్శనం చేసుకుని చొప్పదండి కి వచ్చిన తరువాత శ్రీ వారి ప్రసాదంను చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం కి అందచేశారు. ఎమ్మెల్యే కి అభిమానం తో శ్రీవారి ప్రసాదాన్ని అందించానని తిరుపతి అన్నారు

## బీజేఎంసీ 7 వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ వార్డ్ లో సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం నర్సా రెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీలోని డ్రైనేజ్ లైన్ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని కమిషనర్ ను కోరారు. ఈ మేరకు కమిషనర్ శరత్ చంద్ర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సా రెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రటరీస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించిన వ్యక్తులను రిమాండ్కు తరలించిన నార్సింగి పోలీసులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : నకిలీ దస్తావేజులు సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట్ గ్రామంలో సర్వే నెంబర్ 166/5, 167, 168లలో మొత్తం 10 ఓకరాల స్థలం ఉంది. ఈ భూమి ఇంతకు ముందు ఆశ్రయ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది. ఈ కంపెనీ ఎండిగా కోపూరి శ్రీనివాస్ గుప్తా ఉండే వారు. 2000 సంవత్సరంలో ఆశ్రయ కంపెనీను ఓసియన్ పార్క్ మల్టీ టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చారు. సర్వే నెంబర్ 166/5, 167, 168లలో గల భూమిలోని 10 ఎకరాలలో 166/5, 166 గల భూమి ఆరు ఎకరాలు మాత్రమే ఓసియన్ పార్క్ మల్టి టెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద మార్చబడింది. కానీ సర్వే నెంబర్ 1685లో గల నాలుగు ఎకరాల భూమి మాత్రం కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్ కారణంగా ఓసియన్ పార్క్ మల్టీ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీదకి మార్చబడలేదన్నారు. అట్టి సర్వే నెంబర్ 168లో గల నాలుగు ఎకరాల భూమి ఆన్‌లైన్(ధరణి పోర్టల్) కూడా ఆశ్రయ రిసార్ట్స్ ప్రైవేట్ లిమెట్ స్థలం కోపూరి శ్రీనివాస్‌గుప్తా పేరు మీదనే చూపిస్తుంది. తరువాత 2022లో ఎండిగా ఆయన వెళ్లిపోవడంతో స్థలంలో శ్రీనివాస్‌గుప్తా పేరుపైనే ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కడపకు చెందని ప్రభాకర్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డి, చంద్రన్న, విజయవాడకు చెందిన మాటూరి శ్రీనివాస్‌కుమార్, రమేష్, అనంతపుర్‌కు చెందిన శ్రీనాథ్‌రెడ్డి, కావేరి, భీమవరంకు చెందిన రాజులు ఒక టీమ్‌గా ఏర్పడి ఆ భూమికి సంబంధించిన డాక్యూమెంట్స్ క్రియేట్ చేసి వేరే వాళ్లకి అమ్మి అధిక మొత్తంలో డబ్బులు సులువుగా సంపాదించాలని అనుకున్నారన్నారు. ప్లాన్‌లో భాగంగా ఇంతకు పూర్వ ఉన్న ఆశ్రయ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండిగా ఉన్న కోపూరి శ్రీనివాస్‌గుప్తా పేరుపైన నకిలీ ఆధార్ కార్డు, పాన్ కార్డులను చంద్రన్న ఫోటో పెట్టి సృష్టించారు. సర్వే నెంబర్ 168కి చెందిన సర్టిఫైడ్ లింక్ డాక్యూమెంట్‌లను సేకరించి ప్రస్తుతం ఆశ్రయ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరుకి చెందిన సురేష్‌బాబు పేరు మీద రిజిస్టర్ అయి ఉన్నది అని తెలుసుకోని అతడి నుంచి కంపెనీకి కోనుగోలు చేసి, అశ్రయ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేటు కంపెనీలో ప్రభాకర్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డి, చంద్రన్న కోపూరి శ్రీనివాస్ గుప్తాలుగా డైరెక్టర్‌లుగా పేరు నమోదు చేసుకున్నారు. తరువాత మీసేవలో అప్లై చేసుకోని ఈకేవైసీ పాస్‌బుక్‌లు తీసుకోని అట్టి భూమిని అమ్మడానికి పథకం వేశారన్నారు. కేసు దర్యాప్తు చేపట్టిన నార్సింగి పోలీసులు గురువారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలి..
## నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.మధుసుధన్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : విద్యార్థులు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నియమనిబంధనలను నేర్చుకోవాలని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.మధుసుధన్‌రెడ్డి అన్నారు. నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు ఎవరు వాహనాలను నడిపించవద్దు అన్నారు. హెల్మట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ వాహనాలను పడిపించవద్దు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన పెంచుకోని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలను తీసుకోవాలని 35వ రోడ్డు భద్రతా వారోత్సవాలను అపర్ణ కన్‌స్ట్రక్షన్ వారు నిర్వహించారు. రోడ్డు వారోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అపర్ణ జెనాన్ ప్రాజెక్ట్ సిబ్బంది, కార్మికులు రోడ్ సేఫ్టీ రోడ్‌షో నిర్వహించి అవగాహన కల్పించారు. యమధర్మ ఎమ్మేజీ రమణబాబు, హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీటు బెల్టులు మొత్తం 80 మంది సభ్యులు హాజరై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అపర్ణ జెనాన్ సేఫ్టీ అసిస్ట్ జనరల్ మేనేజర్ ఎస్ అజయ్ కుమార్, కె రామేశ్వరరావు, చంద్రకాంత్ రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ ఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కమిషనర్ రోనాల్డ్ రోస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యల పై పెండింగ్ లో ఉన్న బిల్లుల పై, అదే విధంగా అభివృద్ధి పనుల పై కమిషనర్ తో చర్చించారు. అదే విధంగా అభివృద్ధి పనుల కోసం మరికొన్ని నిధులను మంజూరు చేయాలని కోరారు. వీధి దీపాలు, నూతన స్తంబాలు కోసం కూడా వెంటనే మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరారు. ఆగస్టు లో అర్ధాంతరంగా ఆపేసిన కౌన్సిల్ సమావేశాన్ని తొందరగా కౌన్సిల్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 40 రోజులు గడుస్తున్న ఇంకా జీహెచ్ ఎంసీ కౌన్సిల్ మీటింగ్ ను ఏర్పాటు చేయలేదని, ఏర్పాటు చేయాలన్నారు.

## కొత్వాల నాయకత్వంలో హైదరాబాద్ కు తరలిన కార్యకర్తలు



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.25/ అక్షరం న్యూస్‌బీ హైదరాబాద్ లో జరిగిన ఏ. ఐ. సిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాల్వంచ నుండి కార్యకర్తలు హైదరాబాద్ కు తరలివెళ్లారు. గురువారం ఉదయం సుమారు 150 మంది కార్యకర్తలు డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బస్సుల్లో, కార్లలో వెళ్లి ఖర్గే సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్.డి.ఎం కో-ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఓబీసీ సెల్ మండల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, కిషన్ సెల్ అధ్యక్షులు మెంటం రాము, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఎస్. కె. చాంద్ పాషా, హెచ్. మధు, సిహెచ్. సూర్య కిరణ్, దారా చిరంజీవి, పాబోలు నాగేశ్వరరావు, బాదర్ల జోషి, బాలాజీ, బండి అంబేద్కర్, పులి సత్యనారాయణ, వజ్జల రాము, ఉండేటి శాంతివర్ధన్, ఆవుల మధు, సామా జనార్దన్ రెడ్డి, సామా వెంకట్ రెడ్డి, వజ్జా మంగయ్య, ప్రవీణ్, చారి, కొండల రావు, చెన్నూరి రాము, యాకుబ్ పాషా, షఫీ, యూసూబ్, కాపా శ్రీను, ఉట్కూరి వసంతరావు, లక్ష్మణ్, రవి, ప్రవీణ్, రాజేష్, ప్రభాకర్, శ్రీను, స్వాతి రెడ్డి, ఆర్. శ్రీను, ప్రభాకర్, పుట్టి వెంకటేశ్వర్లు, కమలాకర్, లక్ష్మణ్, ప్రియదర్శిని కాలనీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 25 (అక్షరం న్యూస్):

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి దేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసానికి వెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు. ఇందులో కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, నారగోని నరేందర్, గుడికందుల రాజు, సదానందం ఉన్నారు.

# వాడీ వేడిగా మండల సర్వసభ్య సమావేశం

- ఒక వైపు నూతన ఎమ్మెల్యే కు సన్మానాలు, స్వాగతాలు
- మరో వైపు సమస్యల ప్రస్తావనతో వాడి వేడిగా చొప్పదండి మండల పరిషత్ సమావేశం.



చొప్పదండి /కరీంనగర్,జనవరి 25 (అక్షరం న్యూస్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం సభ్యుల పలు ప్రశ్నలతో వాడీ వేడి గా జరిగింది.చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన మేడిపల్లి సత్యం మొదటిసారి చొప్పదండి మండల సర్వసభ్య సమావేశానికి రావటం, ఎమ్మెల్యే కి స్వాగత ఏర్పాట్లు, సన్మాన కార్యక్రమం లు ఒకవైపు జరిగాయి.

ఒకవైపు నూతనంగా నీటి పారుదల పశు సంవర్ధన రేవెన్యువిద్యుత్, ఆరోగ్యం తాగు నీరు, అక్రమ చర్చి లు పలు విషయాల పై చర్చ జరుగతూ తహశీల్దార్ సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు.

రాగంపేట రేవెల్లి మిని టాంక్ బండ్ కు ఎల్లంపల్లి పైప్ లైన్ నుండి నేరుగా శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ఎల్లంపల్లి పైప్ లైన్ నుండి రాగంపేట కోమటి కుంట కునీటిని వదిలే తూము ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయటం తో పాటు గేట్ వాల్వ్ రిపేర్ చేయించాలని రాగంపేటఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పెన్షన్‌సౌకర్యం కల్పించాలని వారి వివరాలు గోప్యంగా వుంచుతు మండల అభివృద్ధి అధికారికి అందచేయాలని ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ పోస్ట్ లు భర్తీ చేయాలని సర్పంచులు కోరారు.గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రం లో బోర్ వెల్ వేయించి నీటి వసతి కల్పించాలని గుమ్లాపూర్ ఎంపీటీసీ సభ్యుడు బత్తుల లక్ష్మి నారాయణ కోరగా రాగంపేట ఆరోగ్య ఉప కేంద్రం లో సౌకర్యాలు కల్పించాలని ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.108 కోసం జనం అవస్థలు పడుతు ఉన్నారని పలువురు సభ్యులు అవేదన వ్యక్తం చేశారు.

అర్ణకొండ-రాగంపేట -గోపాల్ రావు పేట రోడ్ నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరగా 15 రోజుల్లో పనులు మొదలవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సమాధాన మిచ్చారు

రాగంపేట పరిధిలోని సమ్మక్క పల్లె లో తాగునీటి ఉపరితల టాంక్ నిర్మించాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.రాగంపేట గ్రామానికి సంబంధించిన ఇంకుడు గుంతల బిల్లులు 30 చెల్లింపులకు సిఫార్సు చేశామని ఇటీవల ఇచ్చిన మరొక పది కూడా త్వరలో చెల్లిస్తామని ఉపాధి హామీ అధికారి రాజు వివరించారు.చొప్పదండి పట్టణం లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నల్లా వసతి లేకపోవడం దారుణమని బాలురు పాములు తేళ్ళ మధ్య బిక్కు బిక్కుమంటూ బతుకు వెళ్లదీస్తున్నారు అని బీజేపీ ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

పశు సంవర్ధక శాఖ 16 ట్రై విస్ లను 16 గ్రామ పంచాయతీలకు సరఫరా చేస్తే గౌరవ సర్పంచులు

మూడేళ్లుగా ట్రైవిస్ లు అమర్చడం లేదని పశు వులకు ఓట్లు లేనందునే సర్పంచులుట్రై విస్ లపై శ్రద్ధ చూపడం లేదని ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ట్రై విస్ లు అమర్చాలని ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.తాము చేసిన పనులకు మూడేళ్లుగా ప్రభుత్వం బిల్లులు ఇవ్వటం లేదని సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.

కొనేరుపల్లి గ్రామ పంచాయతీ నిర్మాణానికి సహకరించండి అని కోనేరుపెల్లి సర్పంచ్ తులసమ్మ కోరారు. కొనేరుపల్లి లో గ్రామ పంచాయతీ నిర్మించ బునితేకొందరు అడ్డుకుంటున్నారనిసర్పంచ్ తులసమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.తక్షణం పనులు ప్రారంభించాలనిఎవరైనా అనవసరంగా జోక్యం చేసుకుంటే పోలీస్ సహాయం తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు.

ఈ యొక్క మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం లో మండలం లోని వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## కేటిపిఎస్ 5,6 దశల రీజినల్ కార్యదర్శిగా ఎం.డి.మహబూబ్ సుభాని

**మహబూబ్ సుభాని ని రీజినల్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : చారుగుండ్ల**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.25/ అక్షరం న్యూస్ బీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్.58 కేటిపిఎస్ ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ అధ్యక్షతన కేటిపిఎస్ 5,6 దశల మరియు కేటిపిఎస్ 7వ దశల రీజినల్ కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కేటిపిఎస్ 5, 6 దశల రీజినల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన ఎం. డి. మహబూబ్ సుభాని ని రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చారుగుండ్ల రమేష్ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సుభాని అభినందనలు తెలిపి సుభాని పై పెట్టిన బరువు బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అందర్నీ కలుపుకొని వెళ్లి సంఘ పురోభివృద్ధికి పాటుపడాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని తెలిపినారు. నాయకులు ఆర్ శ్రీనివాస్, దంచనాల రాంబాబు, ఎస్డీ. పాశం రవిబాబు, కె.రవికుమార్ ,తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, పప్పు విజయ శంకర్ ,ఎస్.కె. సాధిక్ పాష ,కె.ఎన్. వి.ఎస్ ప్రకాష్, తోట అనిల్, తుర్లకుంట సత్యం, మహేందర్ , మేరెడ్డి వేమారెడ్డి,పఠాన్ మహమ్మద్ ఖాన్, ఖమ్మం శీను, ,ఎండి అమీన్ ,సల్లం పరమేష్, ధర్మపురి నాగేశ్వరరావు, ఎస్. పద్మాకర్ రాజు, జార్జ్,ఆర్టిజన్ నాయకులు శేషం రాజు, వెంకట్రావు ,పుల్లంరాజు యాకయ్య, నాయకులు ఖదీర్, రహీం, సాజిద్, రవీంద్ర కరుణకుమార్,రెడ్డి , సాయి శ్రీనివాస్, ఇర్ఫాన్, బన్సీలాల్, కిషోర్ ,సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్ర నగర్ వ్యవసాయ యూనివర్సిటీ భూములు కాపాడండి

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి
- దాడికి గురైన విద్యార్థులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 25 (అక్షరం న్యూస్ తెలంగాణా లో అధికారం లోకి రాకముందు యూనివర్సిటీ లు విద్యార్థుల హితం గురించి నిత్యం సూక్తులు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే యూనివర్సిటీ భూములు ఎలా లాక్కుంటారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. చొప్పదండి ఎంపిడిఓ కార్యాలయం లో సర్వసభ్య సమావేశానికి ముందు బీజేపీ ఎంపీటీసీలు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి లు వ్యవసాయ వర్సిటీ భూములు హై కోర్ట్ కు కేటాయించడాన్ని నిరసిస్తూ ప్లే కార్డ్ లు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం చేస్తూ ఇచ్చిన %+.ా% 55 ను వెంటనే రద్దు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏబివిపి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిఝాన్సి పై పోలీసులు చైయ్యి చేసుకోవడాన్ని, జుట్టు పట్టుకుని లాగడాన్ని సభ్య సమాజం ఏవగించుకుంటున్నదని సదరు పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని విద్యార్థులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కాలువల్లో నీళ్ళు, ఖాతాల్లోరైతు బంధు డబ్బులు రాక ఒక వైపు రైతులు ఆందోళన లో ఉంటే మరో వైపు వ్యవసాయ యూనివర్సిటీ భూములు లాక్కోవడం ద్వారా ముఖ్యమంత్రి రైతులకు ఏమి సందేశం ఇవ్వదలచారని ఆయన ప్రశ్నించారు. తక్షణం యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం చేసే ఆలోచన మానుకోవాలనివిద్యార్థి నాయకురాలు ఝాన్సి పై దాడి చేసిన పోలీస్ ల పై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి రైతులకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోటేష్ తో పాటు తాటికొండ కుమార్ , సింగసాని కనుకయ్య, గొల్లపల్లి మునిందర్ , గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా చర్చిలు నిర్మిస్తే తహశీల్దార్, పంచాయతీ రాజ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు

- ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి




చొప్పదండి/ కరీంనగర్,జనవరి 25 అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలో ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకొనే చిరు వ్యాపారులపై జులుం ప్రదర్శించేరెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా చర్చిలు నిర్మించి మత మార్పిడులకు పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణా రెడ్డి ప్రశ్నించారు.ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకగా పంపే దుస్తులువారికి చేరడం లేదని,అధికారులు ఎలాంటి పంపిణీ రిజిస్టర్ లు ఎందుకు నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని తహశీల్దార్ ను ప్రశ్నించారు.

చొప్పదండి మండలంలో చట్ట వ్యతిరేక మత మార్పిడి వాణిజ్య పరిశ్రమగా కొనసాగుతుందని ఆయన ధ్వజమెత్తారు.అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదనింఆందోళన వ్యక్తం చేశారు. విధులు నిర్వహించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును స్వీకరించిన జిల్లా పూర్వ ఎస్పీ డా.వినీత్.జి

## అవార్డును అందుకున్న ఎస్పీ డా. వినీత్.జి ని శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.25/ అక్షరం న్యూస్‌బీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2023 నవంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా జరిగేలాభద్రతా చర్యలు చేపట్టినందుకు గాను ఈ నెల 24 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్పీగా పని చేసిన డా.వినీత్.జి ఐపిఎస్ ఉత్తమ ప్రతిభా అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును అందుకున్న డా.వినీత్.జి ఐపిఎస్ మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్న ఈ జిల్లాలో నిషేధిత మావోయిస్టులు ఎలాంటి హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా, సమర్థవంతంగా ఎదుర్కోవడంలో జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే క్రింది స్థాయి సిబ్బంది నుంచి ప్రతి అధికారి భాగస్వాములు అయ్యారని, అందుకే ఈ అవార్డును జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి అంకితం చేస్తున్నానని ఈ సందర్భంగా ప్రకటించారు. జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క సమిష్టి కృషి వల్లనే ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.

ఈ సందర్భంగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకున్న ఎస్పీ డా. వినీత్.జి ఐపిఎస్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 25 (అక్షరం న్యూస్):

విద్యార్థులు బాల్యం నుండే క్రీడల్లో రాణించాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి క్రీడల్లో పాల్గొన్నారు. ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్తేజపరిచారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మాడుగుల రాజకుమార్, పాఠశాల ప్రిన్సిపల్ బండి కుమార్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదండ రాముకు ఎమ్మెల్సీ ఇచ్చినందుకు టపాసులు సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



ఓదెల/ పెద్దపల్లి 25(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీ అయిన సందర్భంగా టపాసులు పేర్చి సంబరాలు చేసుకొని స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు ఆనాడు ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగినది తెలంగాణ జేఏసీగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ కోదండరాం కి అన్యాయం జరిగినది సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు నేను సీఎం అయిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు పెద్దపీట వేస్తానని చెప్పి ఈరోజు ఎమ్మెల్సీగా గవర్నర్ కోటాలో తమిళ సై అధికారికంగా ప్రకటించడం జరిగినది. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోగుండేటి ఐలయ్య యాదవ్, ఎండి సర్వర్ మాజీ కో-ఆప్షన్ నెంబర్, కర్ర లక్ష్మారెడ్డి, పలకల కరుణాకర్ రెడ్డి, పలకల దయాకర్ రెడ్డి, అనుకూరి పురుషోత్తం రెడ్డి, మిట్టపల్లి రామస్వామి, ఆరెల్లి కుమార్, రాము నేను కుమారస్వామి, సుంచుల సదానందం, కొత్త రెడ్డి రంజిత్ రెడ్డి, ఉప్పుల సదయ్య, పోలోజు రామ్మూర్తి,గడిగొప్పుల సంతోషం,లగిశెట్టి రాజేందర్,లగిశెట్టి శ్రీనివాసు, రామునేని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ జనవరి25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో. గురువారం జరిగిన బూత్ లెవెల్ కన్వీనర్ల సమావేశంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ హాజరయ్యారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణా శిబిరానికి రామగుండం నియోజకవర్గం నుండి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సారథ్యంలో ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లీడర్స్ వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 25(అక్షరం న్యూస్):

భారత రాజ్యాంగంపై ప్రతి దేశ పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తప్పకుండా ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాజ్యాంగ గ్రంథం ప్రదర్శించడంతో పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు రాజకీయాల్లో మనకు సమానత్వం ఉంటుందని సామాజిక, ఆర్థిక జీవితంలో అసమానతలను అధిగమించేందుకు రాజ్యాంగ హక్కులతో ఉన్నతంగా ముందుకు సాగాలని అన్నారు.రాజకీయాల్లో ఒక మనిషికి ఒక ఓటు, ఒక ఓటు ఒకే విలువ అనే సూత్రాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.గణతంత్ర దినోత్సవంలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన : జి.వి.ఆర్



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 25 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ కరీంనగర్లో నిర్వహించిన పార్లమెంటరీ సోషల్ మీడియా వారియర్స్ సభలో కరీంనగర్ అభివృద్ధి పై చర్చకు రావాలని ఎంపి బండి సంజయ్ కు సవాల్ విసిరిన కెటిఆర్ ను వెటకారంగా చర్చకు నీ అయ్యను తీసుకురా అని బండి సంజయ్ సంస్కార హీనుడిలా మాట్లాడడం సిగ్గుచేటని,దీనిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అలాగే కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ను టిఆర్ఎస్ పార్టీ అద్దెకు తెచ్చుకున్నారని ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మండిపడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మండలాలు వరంగల్ జిల్లాలో ఉన్న సంగతి మీకు తెలియదా అని ప్రశ్నించారు. బిజెపికి చెందిన నాయకులు మొన్నటి ఎన్నికల్లో ఎక్కడెక్కడ నుండి పోటీ చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. నీకు దరఖాస్తు ఎలా రాయాలో రాసింది ఎలా చదవాలో తెలియదని నువ్వన్నట్టు వినోద్ కుమార్ పెట్టిన టిప్పర్ దరఖాస్తుల వల్లే ఈ రోజు కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఏర్పడిందని, అనేక జాతీయ రహదారులు మంజూరైయ్యాయని, కరీంనగర్ కు తిరుమల దేవస్థానం మంజూరు చేయించారని, ఎల్%డ%టి లాంటి పెద్దపెద్ద కంపెనీలు కరీంనగర్ లో పనిచేస్తున్నాయని, అంతర్జాతీయ సంస్థల ద్వారా కరీంనగర్లో పెద్దపెద్ద ప్రాజెక్టులు తయారవుతున్నాయని అన్నారు. చదువురాని నీలాంటి వాడికి దరఖాస్తుల ప్రాముఖ్యత ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. బస్తీల జీవితాలను మెరుగుపరిచే వాడే నాయకుడని కరీంనగర్లో ఉన్న బస్తీలను బాగుపరిచిన ఘనత వినోద్ కుమార్ దేనని ఈ విషయాన్ని బండి సంజయ్ గమనించాలన్నారు. ఒక న్యాయవాదిగా బిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి వినోద్ కుమార్ కేసీఆర్ వెంటే ఉన్నాడని తెలంగాణకు జరిగిన అన్యాయాలపై పోరాడాడని, అంతేగాని నీలాగా అధిష్టానానికి చెప్పులు బూట్లు మోసే వ్యక్తి కాదని, వినోద్ కుమార్ పుట్టిందే కరీంనగర్ జిల్లాలో అని వినోద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను విరమించుకోవాలని, బలహీనమైన నాయకులే ఈ విధంగా మాట్లాడతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అధిష్టానం ఎవరి పేరును నిర్ణయిస్తే వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేసే కార్యకర్తలు ఉన్న పార్టీ అని, బండి సంజయ్ సిట్టింగ్ ఎంపీ అయినా కూడా బిజెపి పార్టీలోనే గ్రూపులు ఏర్పడి తనపై పోటికి వస్తూ సంజయ్ కి టికెట్ ఇవ్వొద్దని అధిష్టానానికి ఫిర్యాదు చేసే నాయకులు ఉన్న పార్టీ బిజెపి అని అన్నారు.పోయిన సారి సింపతి పై గెలిచాడని,గెలిచి కులాలు,మతాలపై చర్చలు జరిపాడే కాని తమకు ఏమీ చేయలేదని ప్రజలు చర్చించుకుంటున్నారని, ఈసారి తప్పకుండా వినోద్ కుమార్ ను గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, ఇప్పటికైనా పిచ్చిపిచ్చి మాటలు మానుకొని ప్రజానాయకుడిగా ప్రవర్తిస్తే మంచిదిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరింనగర్ జడ్పీ చెర్మెన్ కనుమల్ల విజయ, స్థానిక జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, స్థానిక సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, విద్యార్ది విభాగం జిల్లా కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు తిరుపతి నాయక్, పిట్టల మదు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్రుడి హుండీ లెక్కింపు

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 25(అక్షరం న్యూస్):



హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ లెక్కించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు తెలిపారు. హుండీ ఆదాయం రూ.27,21,945 నగదు, 1 గ్రాముల బంగారం, రెండు కిలోల 730 గ్రాముల వెండి,11 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు చెప్పారు. జనవరి మాసంలో జరిగిన వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ జి.సంజీవరెడ్డి పర్యవేక్షణలో జరిగిందన్నారు. జాతరలో టికెట్ల ద్వారా రూ.29,53,940, వేలం పాట ద్వారా రూ.36,16,200 హుండీ ఆదాయం రూ.27,21,945 మొత్తం కలిపి రూ.92,92,085 బ్రహ్మోత్సవాల్లో వచ్చినట్లు తెలిపారు.ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు.ఈ లెక్కింపులో ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, ఆలయ సిబ్బంది సంజీవరావు, రామకృష్ణారావు, రవీందర్, శ్రీధర్, రాజు, బిక్షపతి, ఆలయ అర్చకులు, శ్రీ శివ సాయి సేవా సమితి సభ్యులు, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, శ్రీ సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటుహక్కు విలువను తెలుసుకోవాలి..

- తహశీల్దార్ వి. రవికుమార్
- తల్లాడలో ఘనంగా ఓటర్ల దినోత్సవం, భారీ ర్యాలీ..




ఖమ్మం/తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్)

ప్రజాస్వామ్య వ్యవస్థలో 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు విలువ గురించి అవగాహన పెంచుకోవాలని తల్లాడ తహశీల్దార్ వి. రవికుమార్ సూచించారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తల్లాడలో విద్యార్థులచే పలు శాఖల అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని, ఓటు వజ్రాయుధమన్నారు. అనంతరం విద్యార్థులు స్థానికులచే అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఏపీవో కోటయ్య, పలు శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**కామారెడ్డిసబ్ డివిజన్ అధికారి: భూమన్న**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరం న్యూస్: తపాలా శాఖ సేవలను ప్ర జలు సద్వినియోగం చేసుకోవాలని నిజ మాబాద్ డివిజనల్ పోస్టల్ ఏఎస్పీ భూమ న్న కోరారు.తపాలా శాఖ ఆధ్వర్యంలో డా క్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్ర మంలో భాగంగా ఎల్లారెడ్డి సబ్ పోస్ట్ ఆఫీస్ లో గురువారం అవగాహన సదస్సు నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్విని యోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాఏర్పడుతుందన్నారు.తపాలా శాఖలోని పొదుపు, ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామ ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారుఈ కార్యక్రమం లో మెయిల్ ఓర్సీస్ మహబూబ్ రెడ్డి, స్థాని క పోస్టుమాస్టర్ కాశీరాం, పోస్టల్ అసిస్టెం ట్స్ శ్రీనివాస్,బీపీఎంసిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థికచేయూత



హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 25(అక్షరం న్యూస్ )

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన ఇప్పకాయల మల్లేశం ఇటీవల అకాల మరణం చెందాడు. అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మిత్రుడి మరణ వార్త తెలుసుకున్న ఎస్ ఎస్ సి (1999-2000 )మిత్ర బృందం కుటుంబాన్ని పరామర్శించారు. పూర్వ విద్యార్తులందరూ కలిసి మిత్రుడి కుటుంబానికి సహృదయంతో 35,500 రూపాయల నగదును డిపాజిట్ చేసి బాండ్ పేపర్ ను మిత్రుడి భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు ఇప్పకాయల మల్లేశం కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో (1999-2000) మిత్ర బృందం నేరెళ్ల శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్, సతీష్, పరంధాములు,రాజు, రామకృష్ణ, సతీష్,నాగరాజు ఉన్నారు.

## బీహార్ మాజీ ముఖ్యమంత్రి ఠాకూర్‌కు భారతరత్న ఎంపిక పట్ల హర్షం

**.జ్యోతి నగర్ జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూర్ ఠాకూర్ కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడం పట్ల తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రామగుండం ఎన్టిపిసి కమిటీ హర్షం వ్యక్తం చేశారు. గురువారం రోజున ఎన్టిపిసి ఏరియా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశాన్ని గౌరవాధ్యక్షులు కంది చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ వర్గానికి చెందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూర్ ఠాకూర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుకు ఎంపిక చేసి నాయి బ్రాహ్మణులు ఆత్మగౌరవాన్ని పెంపొందించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేయిగండ్ల సదానందం ముత్యాల విజయ్ కుమార్ తోపాటు అంజయ్య శంకర్ కంది కుమార్ పూసల రమేష్ మధునయ్య మల్లేశం రవీందర్లు పాల్గొన్నట్టు తెలిపారు

# అన్ని గ్రామాలు అభివృద్ధి మా లక్ష్యం ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల/పెద్దపల్లి జనవరి 25(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో జిపి నిధులు దాదాపు 14 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని అదేవిధంగా. ఎస్ డి ఎఫ్ ( సి డి పి ) ఎన్ఆర్ఈజీఎస్. (డి ఎం ఎఫ్ టి ) దాదాపు 50 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేవిజయ రమణారావును ఘనంగా పాలకవర్గ సభ్యులు సన్మానించారు అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అత్యధిక ఓట్లతో గెలిపించిన మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు అదేవిధంగా నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటి గ్రామపంచాయతీ భవనా న్ని ఓపెనింగ్ చేసుకోవడం సంతోషకరమని అదేవిధంగా రైతులకు అండగా ఉంటూ ప్రతి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని కాంట అయిన తర్వాతనే ట్రక్ సీట్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు అదేవిధంగా రైతులకు తాగునీరు సాగునీరు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని అన్నారు అదేవిధంగా ఎన్నో రోజుల నుండి అనేక ఇబ్బందులు పడుతున్న కొమిరె నుండి అబిడి పల్లె వరకు సి ఆర్ ఆర్ నిధుల నుండి దాదాపు రెండు కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అదేవిధంగా కొమిర నుండి.



మల్లికార్జున దేవస్థానం వరకు తార్ రోడ్డు వేయించే బాధ్యత నాదని అన్నారు అదేవిధంగా. పొత్కపల్లి నుండి శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు అయ్యేవిధంగా కృషి చేస్తానని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు అదేవిధంగా ఆర్ గ్యారంటీలను దశలవారీగా పూర్తి చేస్తామని అరువులు అందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదని అన్నారు కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న ఎంపీడీవో జి సత్తయ్య ఎంపీ ఓ ఎండి వాజిద్ ఈ సమ్మిరెడ్డి సర్పంచ్ మూల ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి పంచాయతీ కార్యదర్శి మధు కిరణ్ వార్డు సభ్యులు పని మాధవి శ్రీమంతుల భారతి కృష్ణారెడ్డి నల్లగోని తిరుమల జక్కుల మల్లయ్య పలకల పుష్పలత . రాచర్ల వసంత కారోబారి పోలోజు సత్యనారాయణ పిట్టల రవికుమార్ నాయకులు రెడ్డి రజనీకాంత్ పడాల రాజు నోముల సాగర్ రెడ్డి బోడ కుంటి శంకర్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచ్ అంకం రమేష్ అంబాల కొమరయ్య కంకణాల భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ రాగిడి రవీందర్ రెడ్డి తిప్పారం సంపత్ ఐ రెడ్డి కిషన్ రెడ్డి మాజీ సర్పంచులు రాచర్ల లింగయ్య జక్కుల వెంకటస్వామి గుండేటి ఐలయ్య యాదవ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇది దురహంకారం.. దొర అహంకారం....!

### నోరు అదుపులో పెట్టుకో కేటీఆర్.. నిప్పులు చెరిగిన ఆది.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 25 (అక్షరం న్యూస్):

శాసన సభ్యులుగా బీసీలూ, ఎస్సీలూ ఎన్నిక కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నాడనీ.. మా ఎమ్మెల్యేల పట్ల అవహేళనగా కేటీఆర్ మాట్లాడడం దుర అహంకారానికి.. దొర అహంకారానికి పరాకాష్ట అని కేటీఆర్ పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిప్పులు చెరిగారు.గురువారం ఆలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు.కరీంనగర్ లో జరిగిన టిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ సమావేశంలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడారన్నారు. కేటీఆర్ ఇంకా అధికార మత్తులోనే ఉన్నాడని... ఏం మాట్లాడుతున్నాడో తెలియని స్థితిలో ఉన్మాదిలా వ్యవహరిస్తున్నాడని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేల తో సహా తనపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని.. ఎస్సీ, బీసీ సమాజానికి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆది డిమాండ్ చేశారు.దళిత, వెనుకబడిన వర్గాల ద్రోహిగా కేటీఆర్ వ్యవహార శైలి ఉందన్నారు. నోరు అదుపులో పెట్టుకో కేటీఆర్.. పిచ్చి పిచ్చి ప్రేలాపనలు




మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు.10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా మీ తండ్రికి , మీకు జ్యోతిరావు పూలే వంటి మహనీయులు గుర్తుకు రాలేదా?.. అప్పుడు అసెంబ్లీ ఆవరణలో ఆ మహనీయుని విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఎమ్మెల్సీ కవితను నిలదీశారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజైనా ముఖ్యమంత్రి హోదాలో అంబేద్కర్ జయంతి ,వర్ధంతిలకు మీ తండ్రి హాజరయ్యారా అని ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఇప్పటికే రెండు హామీలను అమలు చేస్తున్నామని ..ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు పది లక్షల మేరా వైద్య చికిత్స సేవలు అందిస్తున్నామని చెప్పారు.

# అతివేగం నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు

### ....ఎన్ టి పి సి,.జి ఎం, ఏసీ ఠాకూర్

జ్యోతి నగర్ జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అతివేగం నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని ప్రతి వాహనదారుడు మానసిక ఒత్తిడి లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని రామగుండం ఎన్టిపిసి జిఎం ఎసి ఠాకూర్ అన్నారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎన్టిపిసి ఈ డి సి ఆడిటోరియంలో రామగుండం ఏరియా ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ టి పి సి జి ఎం ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని గత సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నాలుగు లక్షల ప్రమాదాలు జరగగా ఇందులో 1,లక్ష 70 వేల మంది మృతి చెందారని అన్నారు, వాహనాలు నడిపే సమయంలో మానసిక ఒత్తిడి లేకుండా రోడ్డు భద్రత




నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎం వి ఐ భీమ్ సింగ్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు వృత్తి ధర్మంగా పాటించాలని చిన్న చిన్న నిర్లక్ష్యాలే ప్రమాదాలకు కారణమవుతుందని అన్నారు, జీబ్రా గుర్తు ఉన్న వద్దనే రోడ్డు క్రాసింగ్ చేయాలని, లేదా వాహనం ఆపుకుని అన్ని వైపుల చూసి క్రాస్ చేయాలని అన్నారు, రోడ్లను క్రీడామైదానంగా వాడకూడదని ట్రాఫిక్ జామ్ కు, అనివార్య ప్రమాదాలకు తావు ఇవ్వకుండా ట్రాఫిక్ నిబంధనలతో వాహనాలు నడపాలని అన్నారు మద్యం సేవించి గాని సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు పొగ మంచు ధూళి చీకటి గల సమయంలో నెమ్మదిగా వెళ్లాలని అన్నారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత చేతి బ్యాడ్జీలు అందజేశారు ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఏజిఎం. అరుణ్ దూబే, ఎన్టిపిసి డాక్టర్ శైలేంద్ర సేఫ్టీ అధికారి నర్సింహారెడ్డి వాహన సిబ్బంది నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ఇచ్చిన బంద్ ను వెనక్కి తీసుకోవాలి...!

### బిఆర్ఎస్ వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 25 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో ఈనెల 27న శనివారం ట్రస్మా ఇచ్చిన బందును వెంటనే వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఫీజులు కట్టి పాఠశాలలకు పంపిస్తే చదువు చెప్పకుండా ఇష్టం వచ్చినట్లు బందులు పాటిస్తే ఉపాక్షించబోమన్నారు. ట్రస్మా కు ఎం ఈఓ పూర్తిగా బందిగా మారి, ప్రవేట్ పాఠశాలలను పర్యవేక్షించడం మర్చిపోవడం సమంజసం కాదన్నారు. సరైన అధ్యాపకులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారుని.విద్యార్థులను స్టడీ అవర్ పేరుతో రాత్రి 9 గంటల వరకు పాఠశాలల్లోనే ఉంచి విద్యార్థులపై ఒత్తిడి తీసుకరావడం కరెక్ట్ కాదాన్నారు. యూనిఫామ్ పేరుతో విద్యార్థులను మానసికంగా వేధించడం. ఒక విద్యార్థిని పేరుతో ట్రస్మా ప్రెస్ నోట్ రిలీజ్ చేయడం సమంజసం కాదన్నారు, బందును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుమ్మల దిలీప్, మంత సందీప్, %ంእ% ఫెరోజ్, ప్రమోద్. తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైనది

### అదనపు కలెక్టర్ అరుణశ్రీ



జ్యోతి నగర్ జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత శక్తివంతమైనదని ఓటు ద్వారానే సరియైన నాయకుడిని ఎన్నుకోగలుగుతామని జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున ఎన్ టి పి సి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో గల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు, 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు కావాలని ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు, జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లను ప్రోత్సహిస్తూ రామగుండం నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు, ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం సీనియర్ సిటిజెన్లు మహిళలు ట్రాంజెండర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ రామగుండం తాసిల్దార్ కుమారస్వామి మెప్మా పిడి రజని డిటీలు తిరుపతి,విజయ్, చంద్రశేఖర్ బిఎల్వోలు, జడ్. పి. హెచ్. ఎస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్తగూడ లో ఉచిత మెగా వైద్య శిబిరం

- ముందస్తు ఆరోగ్య పరీక్షలతో వ్యాధి నివారణ
- డాక్టర్ కిరణ్,నవతా



మహబూబాబాద్ జిల్లా /కొత్తగూడ /జనవరి 25(అక్షరం న్యూస్ ):కొత్తగూడ మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జనని నర్సింగ్ హోమ్ నర్సంపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్,డాక్టర్ నవత మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. మండల కేంద్రం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు ఆయన వివరించారు. దీంతో పాటు గ్రామంలోని ప్రజలందరు వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, తదితర వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. దాదాపు 200 మందికి పరీక్షలు అందించడంతో పాటు ఉచిత మందులు చేశామని వివరించారు. స్థానిక సర్పంచ్ మల్లెల రణధీర్ మాట్లాడుతూ ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో జనని నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కర్నాటి కళ్యాణీ ...



ఖమ్మం/ వైరా జనవరి 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా మధిర పట్టణం శ్రీనగర్ కాలనీ నివాసి కర్నాటి వెంకటరెడ్డి, సుశీల దంపతుల మూడవ కూతురు కర్నాటి కళ్యాణీ (47) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. గురువారం కర్నాటి కళ్యాణీ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి కళ్యాణి మాట్లాడుతూ జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, బ్రతికి ఉన్నప్పుడే కాదు మరణించిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా ఆలోచించడం అభినందనీయం అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కర్నాటి కళ్యాణీ, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్, తల్లపురెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ జట్టు విజేత భవాని11



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 25 అక్షరం న్యూస్:

రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన దూలం సన్నీ జ్ఞాపకార్ధంతో బేగంపేట గ్రామ యువకులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 8 జట్లు పాల్గొనగా శుక్రవారం ఆడిన ఫైనల్ లో భవాని11 మరియు రెబల్ టీమ్ మధ్య పోటీ జరగగా ఫైనల్ మ్యాచ్ విజేత భవాని11 జట్టు విజయం వరించింది. విజేతలకు గ్రామ యువకులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సందెల కుమార్,మంథని చంటి, ఆయిల్ కుమార్, రమేష్, వివేక్,రవితేజ, కుమార్ ,శేఖర్,శ్రీరామ్,అదర్శ్,సాజిత్, ఆనిల్,రవి,వేంకటేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెల్పుగొండ ఏలీయా....



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 25/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా అమీనాపురం గ్రామానికి చెందిన వెల్పుగొండ ఏలీయాను ఎన్నుకోవడం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి తెలిపారు. గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు వల్లందాసు రవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందుల కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు.. అంబేద్కర్ అందరివాడని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సమావేశంలో అమీనాపురం గ్రామానికి చెందిన వెల్పుగొండ ఏలీయాను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు సోమారపు మదార్,పందుల సంజీవ,మంద సాయి బాబా,అన్నెపాక వెంకన్న,ఐత సారయ్య,మిట్టగడుపుల బిక్షపతి,పందుల సారయ్య, మిట్టగడుపుల ఆదాం,జల్లే యాకాంబ్రం,ఇస్సంపల్లి మల్లయ్య,బిర్రు యుగెందర్,మిట్టగడుపుల మహేందర్,తుంపిల్ల వెంకన్న,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు,సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు గద్దల యాకస్వామి,కోశాధికారి మిట్టగడుపుల యాకయ్య,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం స్టేషన్ పట్టణ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీనివాస్,విలేజ్ కేసముద్రం అధ్యక్షులు వల్లందాసు శ్రీనాథ్,మండల నాయకులు గుండె రామచందర్,వి.నవీన్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు....

## ఉప్పరపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం...



మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 25/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలం ఉప్పరపల్లి జెడ్పీ హైస్కూల్లో గురువారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా మాజీ అధ్యక్షుడు మారగాని కృష్ణ సహకారం తో ఆయన తండ్రి మారగాని అప్పయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా ప్రతిరోజు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంకు సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ ఎం విజయ సుశీల మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ వారు చాలా కార్యక్రమాలలో వారి సేవలు ఉంటున్నాయని, అందులో భాగంగా హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం మా స్కూల్ పిల్లల మధ్యన నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్,హెడ్మాస్టర్ ఎం.విజయసుశీల, మారగాని రాంబాయి,మారగాని శ్రీధర్,వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.చంద్రశేఖర్,ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్,పీఈటీ శంకర్,కోటేశ్వర్ రావు,స్వర్ణలత, యాకాంబరం,కృష్ణమోహన్,రవీందర్,దురేష్, మడిపెద్ది వెంకటేష్ పాల్గొన్నారు....

## పవర్ హౌస్ కాలనీలో భూ కబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలని 7 వ డివిజన్ బస్తీ వాసుల నిరసన



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:** గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని సులబ్ కాంప్లెక్స్ ను కూల్చివేసి అక్రమంగా స్థలాన్ని ఆక్రమించే భూకబ్జాకు పాల్పడిన భూ కబ్జాదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం 7 వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. పవర్ హౌస్ కాలనీలోని 10 రోజుల నుండి సులబ్ కాంప్లెక్స్ ను అక్రమంగా కూల్చివేయటాన్ని నిరసిస్తూ బస్తివాసులు,మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు స్థలం వద్దకి రామగుండం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ వచ్చి బస్తీ వాసులతో భూ కబ్జారనిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. తమ అవసర నిమిత్తము నిర్మించిన మరుగు దొడ్లను అక్రమంగా కూల్చివేసిన భూకబ్జాదారుడు అయిన పెంచాల తిరుపతి పై కఠినమైన చర్యలు తీసుకొని మా బస్తీ వాసులకు నిర్మించిన సులువు కాంప్లెక్స్ స్థలమును మాకు అప్పగించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల బస్తీ వాసుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తేల్చి చెప్పారు ఇంకా ఈ కార్యక్రమంలో భక్తి వాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు

**- హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పూలు వచ్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటిస్తూన్న వాహనదారుల కు ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎస్సై ఉదయ్ కిరణ్ లు గులాబీ పువ్వులు ఇచ్చి అభినందించారు. హెల్మెట్ లేకుండా,ట్రాఫిక్ నియమాలను పాటించని వారికి సిఐ ప్రవీణ్ కుమార్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ సాంబయ్యకు సన్మానం





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:** రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.సాంబయ్య జనవరి నెల 31వ తేది పదవి విరమణ చేయనున్న సందర్భంగా జీడీకే 11ఇంక్లైన్ గని వద్ద సాంబయ్య జిఎం సేఫ్టీ ని గని అధికారులు,సూపెర్వైసర్లు,అన్ని యూనియన్ల ప్రతినిధులచే ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం మొదట గని ఏజెంట్ కార్యాలయంలో అధికారులు,ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత రక్షణ తో పనిచేస్తూ గనిని ప్రమాదరాహితంగా ఉత్పత్తి లో ముందు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చిలుక శ్రీనివాస్,ఏజెంట్ జీడికే 11 గ్రూప్,గని మేనేజర్ ఏ.నెహ్రూ,బి.రాందాస్ గ్రూప్ ఇంజనీర్,బి.మల్లేశం ఎస్ ఓ,ఇతర అధికారులు,సూపెర్వైసర్లు, పిట్ సెక్రటరీ ఎం.సంపత్ ఇతర అన్ని యూనియన్స్ పిట్ సెక్రటరీలు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోండి...

- 2022-2023 ఖరీఫ్,రబీ సీజన్లో ధాన్యం మాయం అయ్యేనా...?
- 22 -23 సీజన్ బాకాయి ఉన్న మిల్లులకు 2024 ఖరీఫ్ సీజన్ ధాన్యాన్ని ఎలా కేటాయిస్తారు...?
- 2024 ఖరీఫ్ కొత్త సీజన్ ధాన్యాన్ని దిగుమతి చేసుకొని పాత సీజన్ 22-23 ధాన్యం స్టాక్ గా చూపిస్తున్న మిల్లుల యాజమాన్యాలు...
- విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత...
- ప్రభుత్వానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తే ఆందోళనలు చేపడతాం...
- పానుగంటి విష్ణువర్ధన్...



మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 25/అక్షరం న్యూస్:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ వ్యవస్థను పటిష్టం చేసి నిరుపేదలకు బియ్యం అందించలనే లక్ష్యంతో భారత ఆహార సంస్థ రైస్ మిల్లులను భాగస్వామ్యం చేస్తూ అమలు చేస్తున్న సీఎంఆర్( కష్టమ్ మిల్డు రైస్) నిబంధనలు పాటించని రైస్ మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం నాడు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పానుగంటి విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. కేసముద్రం మండలంలో ఉన్న రైస్ మిల్లుల యాజమాన్యాలకు ప్రభుత్వం 2022-23 ఖరీఫ్ రబీ సీజన్లలో ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించారని తెలిపారు. కానీ ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు సీఎంఆర్ పెట్టకుండా మిల్లుల యాజమాన్యాలు దాట వేసుకుంటూ వచ్చారని చెప్పారు. మరలా ప్రభుత్వం రైస్ మిల్లుల యాజమాన్యాలకు ఈనెలాఖరిలోపు మరో అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు గత సంవత్సరం 2022-2023 ఖరీఫ్ రబీ సీజన్లో ధాన్యం పెట్టని రైస్ మిల్లులకు 2024 ఖరీఫ్ సీజన్లో ధాన్యాన్ని అధికారులు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. మిల్లు యాజమాన్యాలకు సివిల్ సప్లై అధికారులకు చీకటి ఒప్పందాలే కారణమా అని నిలదీశారు.

కేసముద్రం మండల వ్యాప్తంగా ఉన్న మిల్లులు సుమారు 50 నుంచి 60 కోట్ల మధ్య ధాన్యాన్ని అమ్ముకుని, ప్రభుత్వానికి ధాన్యం పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పందించి ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు సీఎంఆర్ పెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఉపకార వేతనాలు రద్దుపై పార్లమెంట్‌లో చర్చించాలి

**- ఎంపీలు నామా, కవితలకు వినతి...**
**- జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా...**



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి25/అక్షరం న్యూస్ :** కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ ద్వారా 2005 నుండి అమలవుతున్న కేంద్ర మైనారిటీ ఉపకార వేతనాలను రద్దు చేయటం పట్ల ఈ నెల 31 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, కవితలను కోరారు. ప్రధానమంత్రి 15 సూత్రాల పథకంలో భాగంగా 2005 నుండి దేశవ్యాప్తంగా గల పేద మైనారిటీ విద్యార్థుల కొరకు ప్రి-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్ ఉపకార వేతనాలను అందించటం జరుగుతుందని, కానీ2022 లో ఉపకార వేతనాలను పొందటానికి ఆన్‌లైన్ లో దరఖాస్తులను స్వీకరించి నేటి వరకు ఉపకార వేతనాలు విడుదలకు నోచుకోలేదని, అదేవిధంగా గత ఏడాది ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించే వెబ్ సైట్ ను నిలుపుదల చేశారని ఆరోపించారు. ఒక్క మైనారిటీ లకు తప్ప మిగిలిన అన్ని వర్గాల వారికి ఉపకార వేతనాలను అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు మాత్రం అణగదొక్కాలనే కుట్ర చేస్తుందని, దీని కారణంగా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. 2023 మరియు 2024 సంవత్సరానికి చెందిన ఉపకార వేతనాలకు ఆన్ లైన్ ప్రారంభించి 2022లో స్వీకరించిన దరఖాస్తులకు ఉపకార వేతనాలు చెల్లించే విధంగా పార్లమెంట్ లో చర్చించి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు.

# ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమయిన మండల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు

**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ జనవరి 25 (అక్షరం న్యూస్ ):** మండలంలోని రామన్న గూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని రామన్నగూడెం తాండ ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను గురువారం స్థానిక సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యలను మెరుగుపరిచేందుకు డోధదపడతాయాని యువత చదువు తోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలనీ యువత కు సూచించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా 25,016 రూపాయలను, ద్వితీయ స్థానం లో నిలిచిన జట్టుకు 15,016 రూపాయలను, తృతీయ స్థానంలోని జట్టుకు 4,016 రూపాయలను బహుమతులుగా ఇవ్వనున్నట్లు ఆజాద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా రాజు తెలిపారు. ఈ ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ఉపసర్పంచ్ తో పాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు భూక్యా రాజు,తేజవాత్ దేశ్య, జాటోత్ బాలు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, గుంజేడు సర్పంచ్ అజ్మీరా రమేష్, మాసంపెల్లి ఉపసర్పంచ్ సురేష్ మాజీ సూసైడ్ చైర్మన్ గుగులోతు రాములు, బిఆర్ఎస్ గ్రామ నాయకులు కొర్ర హచ్చు,భోజ్య నాయక్ బీరవెల్లి రాజు ,యూత్ సభ్యులు భాస్కర్ రాజు సుమన్ అబ్బాస్ శేఖర్ క్రీడాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**- ప్రతిజ్ఞ చేసిన ఓటర్లు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 25 (అక్షరం న్యూస్):** 14 జాతీయ ఓటర్ల దినోత్సవం స్ఫూర్తిని చాటి చెప్పేలా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రాజిరెడ్డి ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బి ఎల్ ఓ నీలం కుమార్ గ్రామస్తులచే ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్ఎం మహమ్మద్ శుక్రా, ఆశా కార్యకర్తలు, వివోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం






**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అ క్షరంన్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధం లాంటిదని ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎల్లారెడ్డి ఆ ర్ డి ఓ ప్రభాకర్ అన్నారు గురువారం 14 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భం గా పట్టణంలోని వివిధ కళాశాలల పాఠశా లలకు చెందిన విద్యార్థులతో అధికారుల తో భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో ఆర్డీవో ప్రభాకర్ తో పాటు డిఎస్పి శ్రీనివాసు లు పాల్గొన్నారు అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన ర హదారి గుండా గాంధీ చౌక్ వరకు కొనసాగి మానవహారంగా ఏర్పడిన అనంతరం మం డల విద్యాధికారి ఎ వి ఎం వెంకటేశం ప్రతి జ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ మహేందర్ కుమార్ మున్సిపల్ కమి షనర్ జగ్జీవన్ ఎస్ టి ఓ సురేష్ పట్టణ ఎ స్ఐ సిహెచ్ గణేష్ ఐసిడిఎస్ అధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం గోపి చింతల శంకర్ సాయిబాబా స జ్జాద్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు ముందస్తు జాగ్రత్తలు

- రానున్న వేసవిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు...
- పురపాలక సంఘం చైర్మెన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 25:** రానున్న వేసవిలో పురపాలక సంఘం పరిధిలో ఇలాంటి మంచిని సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్టు పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ను మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్న రాణి , వార్డు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మిషన్ భగీరథలో రిపేర్లు, అవాంతరాలు ఏర్పడటం వల్ల నీటి సరఫరా నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయంగా ఏటిగడ్డ తండాలో ఉన్న ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా చేసి పట్టణానికి నీరు అందించేందుకు ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా మోటార్ల వివరాలు తెలుసుకొని ఇంజనీరింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అవసరమైన మోటర్లను కొనుగోలు చేసి అలాగే రాబోయే వేసవి కాలం దృష్ట్యా పట్టణంలో అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని చర్చించి సూచనలు చేశారు. సందర్శించిన వారిలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , %ణజు% ఉపేందర్ , ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్ , వెన్నం లక్ష్మా రెడ్డి , సూర్నపు సోమయ్య, అజయ్ సారథి , కౌన్సిలర్ మార్నేని వెంకన్న , స్థానిక వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్, కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న , పోతురాజు రాజు , %ూజు% సురేష్ , దౌలాగర్ శంకర్ , అంబాల శివకుమార్, నీటి సరఫరా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత...



**బచ్చన్నపేట/ జనవరి 25/ అక్షరం న్యూస్:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన పోలోజు సత్యనారాయణ చారి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆపదలో ఉన్న తమ మిత్రుని కుటుంబానికి చేయూతనివ్వాలని 2002 బ్యాచ్ పదవ తరగతి తోటి స్నేహితులు తమకు తోచినంత సాయంగా రూ.13 వేల నగదును ఆ కుటుంబానికి అందించారు. తమ మిత్రుడు వారి మధ్య లేకపోవడంతో ఎంతో బాధగా ఉందని తోటి స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, మమత భార్గవి, నిడిగొండ, లక్ష్మీనారాయణ, జంగిలి సాయిబాబా, ఎర్రం భాస్కర్, ఇజ్జగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను ఆదుకోవాలి

- జిల్లా కార్యదర్శి పి విజయుడు




**నాగర్ కర్నూల్ జనవరి 25( అక్షరం న్యూస్):** కళాకారులను ఆదుకోవాలని నిజమైన కళాకారులను గుర్తించి హెల్త్ కార్డులు అందజేయాలని అర్హులైన కళాకారులకు చేయుతనివాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి.విజయుడు ప్రభుత్వాన్ని కోరారు .గురువారం భారత ప్రజానాట్యమండలి పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి కళాకారుల గొల్ల సుద్దులు వేశధారణతోఆర్డిఓ ఆఫీస్ వరకు ప్రదర్శనలు చేసుకుంటూ జనన చైతన్య పరుస్తూ ఆర్డిఓ ఆఫీస్ కు చేరుకోవడం జరిగింది ఆర్డీవోకు కళాకారుల సమస్యల పైన వినతి పత్రం ఇచ్చారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అందరు కళాకారులను గుర్తించాలి వృద్ధ కళాకారులకు పింఛన్ ఇవ్వాలి అదే విధంగా కళాకారులకు ఇంటి నిర్మాణం కోసం రెండు వందల. గజాల స్థలము కేటాయించాలి జిల్లా కేంద్రంలో వారికి ఇల్లు నిర్మాణం కోసం కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని అదేవిధంగా కళాకారులకు ఐడెంటి కార్డు హెల్త్ కార్డు ప్రకటించాలి కళాకారులకు ఆర్టీసీలో బస్సు ఉచిత ప్రయాణమునకు పాసులు కేటాయించాలి అని. ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు తుపాకుల వెంకటేశు సహాయ కార్యదర్శి బి శ్రీనివాసులు గౌరవ అధ్యక్షులు తన్నీరు నరసింహ మాజీ కార్యదర్శి మల్లయ్య గోపాల్ నరసింహ లక్ష్మయ్య గాలెన్న పర్వతాలు యాదగిరి మధు ఉషన్న ఆనంద్ కావలి నాగన్న సైదులు శివశంకర్ కొత్త రామస్వామి రాయపాకుల రవి మహిళా కళాకారుని రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో జవాజి శౌర్య జన్మదిన వేడుకలు..





- విద్యార్థులకు చేయూత..
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలవాలి: జవాజి నాగరాజు

**ఖమ్మం/వైరా జనవరి 25 (అక్షరంన్యూస్):** వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు జావ్వాజి నాగరాజు, జావ్వాజి అశ్విని దంపతుల కుమారుడు జావ్వాజి శౌర్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అండగా నిలబడి విద్యార్థుల మధ్య శౌర్యా జన్మదిన వేడుకలను నిర్వహించారు .తాటిపూడి
ప్రాథమిక పాఠశాలలో శౌర్య పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తాటిపూడిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రాథమికోన్నత పాఠశాలకు, కొష్టాల పాఠశాలకు, జింకల గూడెం పాఠశాలకు ,మరియు 5 అంగన్వాడి కేంద్రాల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పరిక్ష సామగ్రి పంపిణీ చేశారు. సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు జవాజి నాగరాజు అశ్విని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనందించి వారి విద్యాభివృద్ధికి అండగా నిలవాలని రానున్న రోజుల్లో తాటిపూడి జింకల గూడెం పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల మధ్య జరుపుకొని వారికి సామాగ్రి నోట్ పుస్తకాలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా జావ్వాజి నాగరాజు అశ్విని దంపతులను సన్మానించడం జరిగింది అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు
పి రామచంద్రయ్య, తాతా నిర్మల, పంచాయతీ కార్యదర్శి వేణు, సిబ్బంది రామకృష్ణ, జె.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిడియాల వినోద్, కటుకూరి శ్యామ్, సాయి ,అంగన్వాడి సూపర్వైజర్ మాలతి, శారద, రాణి, కిరణ్, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ, పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన కోట రాజు కల్పన గార్ల చి. ఐశ్వర్య చి వికాస్ ల ఓణీల వేడుక మరియు పంచ కట్టు వేడుక ల కార్యక్రమంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవిలను అక్షింతలు వేసి, చిరంజీవులను ఆశీర్వదించారు. కార్యక్రమం తదనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో ఆర్ గ్యారంటీ పథకాల గురించి ప్రస్తావించగా, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా బంధు ప్రీతికి, అవినీతికి పైరవీలకి ఆస్కారం లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తించేటట్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెంకన్న పరీమిశెట్టి సాంబయ్య సిహెచ్ వీరబాబు, ఉబ్బని రాములు, ప్రసాదు, భద్రయ్య,చేకుట్ల సతీష్, కోట రాజు, ఒరుగంటి యుగంధర్,, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బట్టలు ఊడదీసి కొడతామంటే కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని లేరు..

- కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారి కన్నెర్ర చేస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ మిగలదు...
- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీని గౌరవిస్తున్నాం లేదంటే మా తడాఖా ఏంటో చూపిస్తాం...
- ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశాం..
- మిగతా గ్యారంటీల అమలుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది...
- మతం పేరిట ఆర్థిక వ్యవస్థలను విడదీసి దేశంలో విద్వేషాన్ని చిమ్ముతున్న బిజెపి..
- ఈ దేశాన్ని పాలించే శక్తి అర్హత కాంగ్రెస్ పార్టీకి తప్పా ఇతర పార్టీలకు లేదు..
- పార్లమెంటు ఎన్నికల్లో 15 సీట్లు గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇద్దాం..
- ఎల్బీ స్టేడియం లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణ శిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్):** బిఆర్ఎస్ నాయకులు బట్టలు ఊడదీసి కొడతామంటే కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని లేరని, కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారి కన్నెర్ర చేస్తే



రాష్ట్రంలో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ మిగలదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన
కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణ శిబిరం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ...ప్రజాస్వామ్య దేశంలోని
ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను ప్రజాస్వామ్యయుతంగా గౌరవించాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు_న్నదని, దీనిని చేతగాని తనంగా భావించి బట్టలు ఊడదీసి కొడతామంటే మా తడాఖా ఏంటో కూడా చూపిస్తామని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. తెలంగాణ
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించామన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన
ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం తెస్తామని చెప్పామన్నారు. కాంగ్రెస్ చెప్పిన మాటలు విశ్వసించి మీరందరూ ఇచ్చిన ఆశీస్సులతో గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించి ప్రజలకు ఇచ్చిన
వాగ్దానాలు నిలబెట్టడానికి
ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామని, మిగతా గ్యారంటీలను అమలు చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని వివరించారు.
ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు అవాకులూ చెవాకులు పేల్చిన మీరందరూ తలేత్తుకొనే విధంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలను ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో అందిస్తామని మీ అందరికీ ఈ వేదిక సాక్షిగా మాట ఇస్తున్నామని చెప్పారు.
దేశాన్ని మతం పేరు మీద ఆర్థిక వ్యవస్థలను విడదీస్తూ, విద్వేషాన్ని చిమ్ముతున్న బిజెపికి వ్యతిరేకంగా మత సామరస్యాన్ని కాపాడాలని దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర పేరిట
పాదయాత్ర చేస్తున్న మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ సందేశాన్ని గడప గడపకు తీసుకువెళ్లి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో
ఈ రాష్ట్రం నుంచి 15 సీట్లు గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇద్దామని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.
లౌకికవాదం కలిగిన ఈ దేశం లో ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశ పౌరుడెనని, ప్రతి బిడ్డకు పాలించే అర్హత ఉందన్నారు. ఈ దేశాన్ని పాలించే కలిగిన అర్హత, శక్తి కాంగ్రెస్ పార్టీకీ తప్పా మరే ఇతర పార్టీలకు లేదన్న సందేశాన్ని కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. దశాబ్ద కాలం పాటు అనేక సమస్యలను ఎదుర్కొని గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన మూడు రంగుల మువ్వన్నెల జెండాను భుజాన పెట్టు కొని మోస్తూ కింద పడనీయకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.



# జీవో నెం. 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

- రాష్ట్ర కార్యదర్శి పై దురుసుగా ప్రవర్తించిన మహిళా పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 25 అక్షరం న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ అధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది... ఈ సంధర్బంగ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ... వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దు అంటూ జీవో నె.55 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శాంతి యుతంగా డిమాండ్ చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసులు చెయ్ చేసుకోవడం,దురుసుగా ప్రవర్తించడం సిగ్గు చేటు అని, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ పై మహిళా పోలీసులు నిన్న బండి పై ఈడ్చుకొని వెళ్ళడం సరి కాదు అని. ఇదేనా రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎద్దేవా చేశారు. ఈడ్చుకెళ్ళిన మహిళా పోలీసులపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జీవో నెం.55 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సాయి విశాల్,ఉమర్ ఫారుక్,ప్రశాంత్,శ్రీకాంత్, రాహుల్,ప్రణయ తదితరులు పాల్గొన్నారు.




## బానోతు విజయకు నివాళులర్పించిన సైదులు నాయక్..



**ఖమ్మం/ వైరా జనవరి 25 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండలంలోని ఉప్పలచెలక గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్ గ్రామానికి చెందిన బానోతు విజయ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ సైదుల్ నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె భర్త నరసింహారావుకు ధైర్యం కల్పించారు.
నివాళులు అర్పించిన వారిలో మాజీ వార్డు మెంబర్ గుగులోతు నరసింహారావు, గుగులోతు శ్రీనివాసరావు, బానోతు చందు, తదితరులు ఉన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించిన తహసీల్దార్ ముజీబ్






**మద్నూర్ /జనవరి 25(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ ముజిబ్ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో, తహసీల్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం విశిష్టత ను తెలియ జేశారు. నూతన ఓటరు పొందిన యువతికి ఓటు కార్డును తహసీల్దార్ అందించడం జరిగింది. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని కోరారు. కాలేజీ విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ భారత దేశ పౌరులమైనా మేము, ప్రజా స్వామ్యంపై విశ్వసం తో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛయుత, నిషపక్షాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబడుతామని, మతం, జాతి, కులం, వర్గం, బాషా, లేదా ఎటువంటి వత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుములంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఓటర్ పాయింట్ వద్ద నేను ఓటరు అయినందుకు గర్వపడుతున్నాను అంటూ ఓటర్ సెల్ఫీ పాయింట్ ను జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటర్ సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు, విద్యార్థినియులు ఫోటోలు దిగి మేము కూడా సిద్ధం అంటూ సంతోష వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ముజిబ్, సీనియర్ అసిస్టెంట్ (ఎలక్షన్ ) బి. విజయ్, ఆర్. ఐ. శంకర్, జూనియర్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, రవి, కావేరి బాలరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి






- జిఎం చింతల శ్రీనివాస్
- నేడు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ఉత్తమ గని అధికారులకు కార్మికులకు సన్మానం

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:** స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సంధర్భన్ని పురస్కరించుకొని గురువారం ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాసు జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆర్జీ-1ఏరియా లో నిర్వహించనున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని,అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,ఈ వేడుక లను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు, మార్చ్ పాస్ట్, ఉత్తమ ఉద్యోగులకు సన్మానము పలు సాంస్కృతిక కార్యాక్రమాలు ఉదయం 9.00 గంటల నుండి కార్యాక్రమం ప్రారంభంకానున్నదని,ఉద్యోగులు, సూపర్ వైజర్లు,యూనియన్ ప్రతినిథులు,అధికారులు వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రాంత పురజనులంద రూ హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జీఎం ఎం. రామ్మోహన్ , ఏజీ.ఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి,సీనియర్ పిఓ బంగారు సారంగ పాణి,డివైఎస్.ఈ వసంత్ కుమారు ఇతర అధికారులు పాల్గొన్నారు.




### జాతీయ ఓటరు దినోత్సవం



**కరీంనగర్/సైదాపూర్,జనవరి25(అక్షరం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో వంద మంది ఎన్ఎస్ఎస్ వాలీంటీర్స్ పాల్గొని ఓటరు ప్రతిజ్ఞ చేసి ర్యాలీ తీశారు.అనంతరం జరిగిన సమావేశములో ప్రధాన అధ్యాపకులు సత్యనారాంజనేయ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజశేఖర్,అధ్యాపకులు మహేందర్రావు ,భాస్కర్,రాజు కృష్ణప్రసాద్,రవి,రాజశేఖర్ వినయ్ ,సుజాత,రాజు,కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 25:** అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతుందని దేశ్పాండే ఫౌండేషన్ సభ్యుడు అబ్బయ్య అన్నారు. మండలంలోని కోమల్ల గ్రామంలో దేశ్పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బయోచార్ కార్య క్రమంలో భాగంగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని కోరుతూ రైతులు గురువారం ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్య మాట్లాడుతూ రసాయనిక ఎరువులను ఎక్కువ స్థాయిలో వాడడం వలన భూసారం దెబ్బతిని పంట మరి దిగుబడులు తగ్గే అవకాశముందని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, మమత, రైతులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 24(అక్షరం న్యూస్):** గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ బూత్ ఎన్రోలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరుగు ముఖ్య సమావేశం లో ఎ ఐ సి సి అధ్యక్షులు గౌరవ శ్రీ మల్లికార్జున ఖర్గే పాల్గొంటారు ఈసమావేశానికి.. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.. ఆదేశాల మేరకు బయలు దేరిన ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు. జడ్పిటిసి ఈసం రమ. వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురోషోత్తం.మండలం కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ దనసరి సారయ్య దుర్గం మహేష్ అక్కపెల్లి సాంబయ్య ఈసం నర్సక్క సునారి సమ్మక్క నాయకులు గ్రామ బుత్ ఎన్రోలర్లు తదితరులు వెళ్ళారు.

### నేడు తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు ప్రారంభం.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 25/అక్షరం న్యూస్:** గోదావరిఖని పట్టణంలోని కాకతీయ నగర్ లో గల శ్రీహజరత్ తాజుద్దీన్ బాబా దర్బార్(మందిరం)లో బాబా జన్మదిన వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని కాకతీయ కాలనీ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు.27న గోదావరిఖని మెయిన్ చౌరస్తా వద్ద చందల్ తీసి దర్బార్ వరకు ఊరేగింపు వేడుకలను నిర్వహించను న్నామని,అలాగే 28న దర్బార్ లో కూల్ (పుణ్యవచనం) కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, బాబా భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు, నరేష్ రావు, సురేష్ రావు ప్రకటనలో తెలిపారు.

### జాతీయ ఓటరు దినోత్సవం



**హనుమకొండ, పరకాల , జనవరి 25, అక్షరం న్యూస్:** 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనవరి 25న పరకాల పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎల్ఈడి స్క్రీన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువతకు జాతీయ ఓటరు దినోత్సవాన్ని స్పూర్తి నింపే విధంగా మాట్లాడారు. ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఓటరు వేడుకల దినోత్సవం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటరు నమోదును పెంచడం అని అన్నారు. భారతదేశ ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా దేశవ్యాప్తంగా 2011 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, ఇది ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట థీమ్‌తో జరుపుకుంటారు. ఇది యువతను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ప్రాథమిక హక్కుగా ఓటు హక్కుపై దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత, బిజెపి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

## ఆహా...ఏమి... రుచి



**మహబూబాబాద్ జిల్లా గంగారం జనవరి 24 (అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని జంగాలపల్లి గ్రామ సమీపంలో తాటి చెట్టుకు కొత్తగా గీత పెట్టిన తాటి గోల పైన పచ్చని చిలకలు చేరి కొత్తగా కల్లు దారల నుంచి వస్తున్నటువంటి కల్లు చుక్కలను జుర్రుతున్న చిలకలను చూసి బాటసారులు ఆహా ఏమి రుచి నీ చిలకలు ఉచితంగా ఆస్వదిస్తున్నాయనీ అనుకుంటు వెళు_న్నారు.,

## రూ. 500లకే డీసీసీబీ బ్యాంకులో అకౌంట్ సౌకర్యం..

**- బ్యాంకు మేనేజర్ రమ్యశ్రీ**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్):** తల్లాడ డిసిసిబి బ్యాంకులో అకౌంట్ చేయించుకునేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించినట్లు తల్లాడ మేనేజర్ రమ్య శ్రీ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 500 రూపాయలకే ఎకౌంటుతోపాటు వెంటనే ఏటీఎం కార్డు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన పథకాల కింద నాలుగు లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఎకౌంటు తీసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు. ఇది ప్రభుత్వ బ్యాంకుకు సంబంధించిన అకౌంట్ కావున ఫోన్ పే, గూగుల్ పే ప్రభుత్వ పరంగా అన్ని సేవలు వర్తించబడతాయన్నారు. ఈ అవకాశం కొన్ని రోజులు మాత్రమే ఉందనీ, గమనించుకోవాలని కోరారు.

## హైదరాబాదుకు వెళ్ళిన బూత్ లెవల్ నాయకులు...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్):** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తల్లాడ మండలం నుండి కాంగ్రెస్ బూత్ లెవల్ నాయకులు తరలి వెళ్లారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని సమాచారం రావడంతో వారు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ పెద్దలు దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, వడ్డే రామారావు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి ఉన్నారు.

## ఠాగూర్‌లో ఘనంగా ఓటరు దినోత్సవం...




**ఖమ్మం/వైరా జనవరి 25 (అక్షరంన్యూస్) వైరా :**ఠాగూర్ విద్యాసంస్థల లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని,డబ్బులకు, ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పిఓ లింగారావు, కృష్ణారావు,మజీద్,వేణు, నరేందర్ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ

**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ జనవరి25 (అక్షరం న్యూస్):** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో విద్యార్థులు ప్రకాడ్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా కొత్తగూడ తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించు కోవడం తో పాటు, అర్హత కలిగిన యువతకు ఓటుహక్కు కల్పించడానికి కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు,ఆర్ ఐ పరమేశ్వర్, సాంబయ్య, పాపారావు,బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమ్మ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**- తానిచ్చిన అంబులెన్సులపై ఫోటోలెందుకు తొలగించారు ?**
**- మళ్లీ వాటిని పునరుద్ధరించాలి..**
**- సింగరేణి సీఎస్ఆర్ నిధులెక్కడ ?**
**- రైల్వేపై పార్లమెంట్‌లో మాట్లాడతా!**
**- రైల్వే ఏటీఆర్ నివేదిక ఎందుకివ్వడం లేదు..**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల పని తీరును సమీక్షించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్) ఖమ్మం / కొత్తగూడెం, :** వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు.

### అంబులెన్స్ లపై ఫోటోలు ఎందుకు తొలగించారు ?

తాను అందజేసిన ఆరు అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని సంబంధిత వైద్యాధికారులను నామ నాగేశ్వరరావు ప్రశ్నించారు. దాదాపు రూ.1.23 కోట్ల ఖర్చుతో తానే ఈ ఆరు అంబులెన్సులను ప్రజల సౌకర్యార్థం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. కానీ తమకు సమాచారం లేకుండానే అంబులెన్సులపై ఉన్న ఫోటోలను ఏకపక్షంగా ఎందుకు తొలగించాల్సి వచ్చిందో చెప్పాలని అడిగారు. మళ్లీ అంబులెన్సులపై ఫోటోల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే వైద్య శాఖలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎమ్ , డాక్టర్లు, ఇతర అన్ని రకాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అన్ని పీహెచ్ సీలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని నామ వైద్యాధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్యానికి పెద్ద పీట వేసి, అబ్బురపర్చే అభివృద్ధిని చేయడం జరిగిందని, జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున వైద్య సీట్లు పెంచిన సంగతి తెలిసిందేనని అన్నారు.

### రైల్వే అధికారులు సహరించడం లేదు ?

రైల్వే అధికారుల పనితీరు పట్ల నామ అసహనం వ్యక్తం చేశారు. ప్రతి దిశ కమిటీ సమావేశంలో చెబుతున్నా ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదని నామ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే కి సంబంధించి ఏటీఆర్ రిపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల నామ కొంత అసహనం వ్యక్తం చేశారు. గత సమావేశంలో కూడా ఇదే పరిస్థితి అని, ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారని అన్నారు. సరైన నివేదికలు లేకుండానే కింది స్థాయి అధికారులు సమావేశానికి వస్తున్నారని పేర్కొన్నారు.ఈ విషయమై తాను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు.తాను ఎన్నో ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం – కొవ్వూ రు రైల్వే లైన్ సర్వే ఎంత వరకు వచ్చిందని అన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను ఇంకా ఎందుకు పునరుద్ధరించలేదని రైల్వే వారిని అడిగారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని కోరగా, మూడో లైన్ పూర్తి అయితేనే వాటిని పునరుద్దరిస్తారని రైల్వే అధికారులు సమాధానం ఇచ్చారు.

### సీఎస్ఆర్ నిధులెక్కడ?

సింగరేణి సీఎస్ఆర్ నిధులు గురించి తాను పంపిన ప్రతిపాదనలు ఏమయ్యాయని ఎంపీ నామ సింగరేణి అధికారులను ప్రశ్నించారు. నిధులెందుకు విడుదల చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేసి, అభివృద్ధి కి సహకరించాలని కోరారు. బీఎస్ ఎన్ ఎల్ టవర్స్, సిగ్నల్ తదితర సాంకేతిక సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలియజేయాలని అధికారులను కోరారు. ఇంకా అజెండాలోని అన్ని అంశాలపైనా ఎంపీ నామ నాగేశ్వరరావు సుదీర్ఘంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. పీఎంజీఎస్ వై కి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేసి, ఎంపీ చేత ప్రాంభించాలని పంచాయతీరాజ్ అధికారులను కోరారు. ఇందుకు సంబంధించి ప్రోటోకాల్ను పాటించాలన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ గురించి సంబంధిత అధికారులను అడిగారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం, వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, రాందాస్ నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ , ఎంపీపీలు, నామినేటెడ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ రాంబాబు, డి ఆర్ డి ఏ పీడీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# హండే కెలుర్‌లో ఉచిత గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహణ

**మద్నూర్ /జనవరి 25(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం హండే కెలుర్ గ్రామంలో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించడం జరిగిందని డాక్టర్ విజయ్ బండివార్ తెలిపారు. ఈ శిబిరం లో పశుగాణభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మాజీద్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి( ఏడి ) డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి పశు దారులు తమ వద్ద ఉన్నటువంటి పశువులకు శిబిరం ద్వారా వైద్య సేవాలు నిర్వహించుకోవడం జరిగింది. పశు వైద్య బృందం సభ్యులు గ్రామ పశువు దారులకు అవగాహన కల్పించి వారి పశువులకు వైద్య సేవాలు అందించడం జరిగింది. 1) గర్భకోశ వ్యాధి చికత్సలు 62, 2) దూడలలో నట్టల నివారణ38, 3) సాధారణ చికత్సలు 36 పశువులకు వైద్య సేవాలు శిబిరం ద్వారా నిర్వహించడం జరిగిందని పశు వైద్యుడు విజయ్ బండివార్ తెలిపారు. ఈ శిబిరం లో గ్రామ సర్పంచ్ నీలావాతి హన్మాండ్లు, ఉప సర్పంచ్ ఎకనాథ్, ఎంపీటీసి విజయ్, గోపాలా మిత్ర సూపర్ వైజర్ బస్వారాజ్, పశు వైద్య సిబ్బంది ఫెరోజ్, ఖాన్, గ్రామ పశువు దారులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్..

**ఖమ్మం/ తల్లాడ జనవరి 25 (అక్షరంన్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర అంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్యతిధి ప్రసంగం అనంతరం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలను అధికారుల పర్యవేక్షణ వుండాలని సూచించారు.
కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, అర్బన్ తాసిల్దార్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సిఐలు స్వామి పాల్గొన్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609